ANDHRA JYOTI, VIJAYAWADA Regd.No HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 16
సంచిక 69

విజయవాడ, సెప్టెంబరు 8, 1975 సోమవారం

6 పేజీలు
25 పైసలు

ఘంటా చుట్టలు
శ్రేష్ఠమైనవి
ఎందుకంటే ఇవి ఇతర చుట్టలవలె మీ అమూల్యమైన లాలాజలం అనే ఉమ్మిని విస్తారంగా మయటకు పోనీయక మీ తీర్థశక్తికి తోడ్పడును.
రేవతి టుబాకో కంపెనీ,
గౌలిగూడ, హైద్రాబాద్ (A.P.)

బిల్డింగ్ కావలెను
ది విజయవాడ సహకార భూమి తనఖా బ్యాంకు ఆఫీసుకు కొనుగోలుకు 400 చదరపు స్థలముగల అక్కుడ లేకుండా అన్ని వసతులు గల బిల్డింగు కావలయును. విజయవాడలోని గవర్నరుపేట, సూర్యారావుపేట, గాంధీనగరం, అరండలుపేటలలో గల భవనములకు ప్రాముఖ్యత యివ్వబడును.
వివరములకు పై బ్యాంకు బిజినెసు మేనేజరుగారితో సంప్రదించవచ్చును
(సం) కాటంనేని నాగేశ్వరరావు,
ఫోన్ నెం. 77396. ప్రెసిడెంట్.

121892

పేదలకు న్యాయ సహాయం కల్పనలో మొత్తం దేశానికి ఒకే విధానం

వచ్చే నెల మూడవ తేదీన రాష్ట్ర మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7— ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ మంత్రి శ్రీ అసీఫ్ పాషా నేడు కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖ్లేను కలుసుకొని రాష్ట్రంలో పేదలకు న్యాయ సహాయం కల్పించే పథకం గురించి చర్చించారు.

పేదలకు న్యాయసహాయం విషయంలో దేశమంతటా ఒకే విధానాన్ని రూపొందించే విషయాన్ని, ఈ సమస్యపై "కృష్ణయ్యర్ కమిటీనివేదిక"ను చర్చించే నిమిత్తం వచ్చేనెల మూడవతేదీన రాష్ట్ర న్యాయశాఖ మంత్రులు, కార్యదర్శుల సమావేశాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి ఏర్పాటుచేసినట్టు నేటి చర్చల అనంతరం శ్రీ అసీఫ్ పాషా ప్రకటించారు.

ఈ పథకం అమలుజరిపే నిమిత్తం రాష్ట్రాలకు కేంద్ర సహాయం విషయాన్ని కూడా ఆ సమావేశం చర్చిస్తుంది.

ఈ పథకంవల్ల ప్రయోజనాన్ని పేదలకు లభింపచేయడానికి కట్టుదిట్టాలుచేయగలమని శ్రీ అసీఫ్ పాషా వివరించారు.

ఈ పథకం అమలులో రాష్ట్రం సాధించిన పురోగతిని కేంద్ర మంత్రికి ఆయన వివరించారు. గత సంవత్సరం ఈ పథకానికై 4 లక్షల 24 వేల రూపాయలు కేటాయించినా తగినంత ప్రచారం లేనందున 23 వేల రూపాయలు మాత్రమే ఖర్చు అయినాయని ఆయన అన్నారు. వర్తమాన సంవత్సరంలో అదే విధంగా కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా, తాలూకా స్థాయిలలో కూడా న్యాయ సహాయ సంఘాలు ఏర్పాటైనాయని ఆయన అన్నారు.

ఓవర్ టైమ్‌లు పూర్తిగా రద్దుకు ప్రభుత్వం యోచన

కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 7—నిరుద్యోగులైన మరికొందరికి ఉపాధి కల్పించేందుకు వీలుగా ఓవర్‌టైమ్‌లపై ఆదుపు విధించడం లేదా వాటిపై పూర్తిగా నిషేధం పెట్టడం విషయమై రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య చెప్పారు.

ఇక్కడకు సుమారు 20 మైళ్ళ దూరంలోగల ఉయ్యూరులోని కె. సి. పి. లిమిటెడ్ చక్కెర కర్మాగారం కార్మికుల సమావేశంలో మంత్రి శ్రీ అంజయ్య నేటి సాయంత్రం ప్రసంగించారు.

చక్కెర ఫ్యాక్టరీ కార్మికుల కనీస వేతనాన్ని ఇప్పుడున్న 306 రూపాయల నుంచి 320 రూపాయలకు పెంచాలన్న ఐ. ఎన్. టి. యు. సి. కోరికను ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తున్నదని మంత్రి చెప్పారు. చక్కెర ఫ్యాక్టరీల యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం ఇవ్వడానికి అన్ని మేనేజ్‌మెంట్లు అంగీకరించాయని ఆయన చెప్పారు.

మూతపడిన మిల్లులను ప్రతిదానిని నడిపించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నదని మంత్రి చెప్పారు. ప్రతి ఫ్యాక్టరీ క్యాంటీన్‌లద్వారా కార్మికులకు పౌష్టికాహారం అందచేయడానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కె.సి.పి. సంస్థ చక్కెర ఫ్యాక్టరీ కార్మికులు, యాజమాన్యం మధ్య నెలకొన్న సత్సంబంధాలపట్ల మంత్రి హర్షం వ్యక్తంచేస్తూ, కార్మికులకు ఇళ్ళు కట్టించడానికి కూడా కృషి జరగాలని కోరారు. భూమి సేకరణ, ధనసహాయంలో తాము పూర్తిగా సహకరించగలమని శ్రీ అంజయ్య హామీ యిచ్చారు.

సమావేశానికి కె.సి.పి. అండ్ కె. ఐ. సి. స్వతంత్ర కార్మిక సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి. కార్యదర్శి శ్రీ బొప్పరపుసుబ్బారావు అధ్యక్షత వహించారు. యాజమాన్యం, కార్మికుల మధ్య చక్కని సంబంధాలు వున్నాయని ఆయన అన్నారు. ఉద్యోగుల పిల్లలకు ఫ్యాక్టరీలో ఉద్యోగాలు యిచ్చే పద్ధతిపాయం వున్నందున ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి నిబంధనలనుంచి మినహాయింపు యివ్వాలని విజ్ఞప్తి చేశారు.

(మిగతా 3 వ పేజీలో)



రక్షణరంగంలోని పరిశ్రమల నిర్వహణాధికారుల సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రధాని ఇందిరా గాంధి. ఆమెకు కుడివైపున రక్షణ మంత్రి సర్దార్ స్వర్ణ సింగ్, ఎడమ ప్రక్కన రక్షణోత్పత్తి శాఖ మంత్రి శ్రీ ఆర్. ఎస్. మీర్ధా ఫొటోలో వున్నారు

ఘోరమైన టర్కీ భూకంపంలో 3,000 మంది మరణం

అంకారా, సెప్టెంబరు 7— లగ్నేయ టర్కీ ప్రాంతంలో నిన్న జరిగిన పెద్ద భూకంపంలో మూడు వేలమంది వరకు మరణించి వుంటారని నేటి ఉదయం ఇక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

ఒక్క లైస్ పట్టణంలోనే వెయ్యి మంది వరకు మృతులై వుంటారని డియార్‌బకిర్ రాష్ట్ర గవర్నరు అంచనా వేస్తున్నారు.

శనివారం "సాటు" స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం తర్వాత కొద్ది నిమిషాలకే టిగిసనది మైగ నదీ పాన గల పర్వత ప్రాంతంలో పెద్ద భూప్రకంపనలు సంభవించాయి. అవి నాల్గు నిమిషాలవరకు కొనసాగాయి.

ఈ భూకంపానికి లైస్ పట్టణం ప్రధాన కేంద్రంగా వుంది. ఈ పట్టణం మొత్తం జనాభా ఏడువేలు. ఈ పట్టణం దాదాపు మొత్తం నేలమట్టమైనట్టు తెలుస్తున్నది.

త్వరలో కొత్త రూపాయి నోట్ల విడుదల

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7— కొత్త రకం రూపాయి నోట్లు త్వరలో జారీ కానున్నాయి నమూనాలో మార్పువుండదు. కాని, సంఖ్య అతుదన "హెచ్"అనే పెద్ద అక్షరం వుంటుంది. ఇందులో మొదటి జట్టు ఏ/ఓ అనే గుర్తుతో విడుదల అవుతాయి. ఇవి వచ్చినా పాత నోట్లు చెల్లుతాయి.

లైస్‌పట్టణంపూర్తిగా నేలమట్టమైనట్టువార్త

ఆచార్య భావే అస్వస్థత

పౌనార్, (వార్ధా), సెప్టెంబరు 7— భూదానోద్యమ నాయకుడు ఆచార్య వినోబా భావే అస్వస్థతగా వున్నారని, ఆయన క్రిందటి శుక్రవారం నుంచి పడక మీదనే వున్నారని తెలిసివచ్చింది.

సేవాగ్రామ్ మెడికల్ కాలేజికి చెందిన డాక్టర్ ఎస్. నిగమ్, నాగపూరు మెడికల్ కాలేజికి చెందిన డాక్టర్ బి. ఎస్. జేవీ భూదానోద్యమ నాయకునికి చికిత్స చేస్తున్నారు. ఆచార్యభావేకు దాగా జ్వరం తగిలింది.

పరామర్శించడానికై ప్రధాని ఇందిర రాక

నాగపూర్: ఢిల్లీ నుంచి ఐ. ఎ. ఎస్. విమానంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేటి సాయంత్రం 4-30 గంటలకు ఇక్కడికి వచ్చి, హటాహూటిన పౌనార్ ఆశ్రమానికివెళ్ళారు. అస్వస్థులుగా ఉన్న ఆచార్య వినోబాను పరామర్శించడానికై అమె వచ్చారు. కేంద్ర రవాణా శాఖమంత్రి శ్రీ యు. ఎస్. దీక్షిత్ అమెతో వచ్చారు.

రైలుకింద పడి ఐదుగురి దుర్మరణం

జెమ్‌షెడ్‌పూర్, సెప్టెంబరు 7— నిన్న సాయంత్రం ఖరగ్‌పూరు— టాటానగర్ ప్యాసింజర్ కిందపడి నల్గురు శ్రీలు, ఒక శిశువు దుర్మరణం చెందినట్టు రైల్వే వర్గాలు తెలియజేశాయి.

అరాచక శక్తుల అణచివేతకు దేశంలో ఆత్యయిక పరిస్థితి

మంగళగిరిలో శ్రీ రఘురామయ్య ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, సెప్టెంబరు 7— అరాచకత్వాన్ని, దేశాభివృద్ధి కృషికి విఘాతం కల్పించే చర్యలను, లంచగొండితనం, అవినీతిని అణచివేసేందుకు, ప్రజలకు ప్రజలకు, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సహకార భావాన్ని పెంపొందింపజేయడానికి ఆత్యయిక పరిస్థితిని ప్రవేశపెట్టినట్టు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘురామయ్య నేడిక్కడ ఉద్ఘాటించారు.

ఆయన నేటి ఉదయం ఇక్కడ మంగళగిరి సహకార మార్కెటింగ్ సొసైటీ మూడవ వంటకు గిడ్డంగికి శ్రీకారంతో ఉత్సవం చేస్తూ ఆత్యయిక పరిస్థితి ప్రకటించడానికి దారితీసిన పరిస్థితులను వివరించారు.

దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి ఆత్యయిక పరిస్థితిని ప్రకటించడం జరిగిందని శ్రీ రఘురామయ్య అన్నారు.

దేశ ప్రయోజనాలకోసం ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూడా ఆయన అన్నారు.

కోస్తా జిల్లాల అభివృద్ధి మండలి సమర్పణ చేశారు.

వైర్మన్ శ్రీపురి భవనం ఇందుప్రద సభకు అధ్యక్షత వహిస్తూ, నిత్యావసరవస్తువులు, ఎరువులు, బొగ్గు, వస్త్రాలు మున్నగువాటి విషయంలో ఈ సొసైటీ చేస్తున్న కృషి ప్రశంసనీయమైనదని అన్నారు.

శ్రీ టి. నాగేశ్వరరావు మాట్లాడుతూ మంగళగిరిలో పెద్ద ఫ్యాక్టరీ ఏర్పడగలదని ప్రజలు చిరకాలంనుంచి ఎదురు చూస్తున్నారని అన్నారు. 40 వేల మంది జనాభాగల మంగళగిరికి రాలూకా ప్రతిపత్తి కల్పించాలని సూచించారు.

సమితి మాజీ ప్రెసిడెంటు శ్రీ ఎ. వెంకటరెడ్డి ప్రసంగిస్తూ, గుంటూరు చానల్ నుంచి నీటిని సప్లయిచేయాలని అన్నారు.

శ్రీ ఎన్. రామకృష్ణయ్య మాట్లాడుతూ మంగళగిరి రద రెవెలీ క్రాసింగ్ గేటు పెద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మించవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

మంగళగిరి సహకార మార్కెటింగ్ సొసైటీ ప్రెసిడెంట్ శ్రీ రాపూరి మల్లికార్జునరావు సభికులను స్వాగతించారు.

శ్రీ రఘురామయ్య చిత్రపటాన్ని సొసైటీ భవనంలో శ్రీమతి జయప్రద ఆవిష్కరించారు.

శ్రీ సిహెచ్. లక్ష్మీపతిరాజు వందన సమర్పణ చేశారు.

గోన్ సాల్వెజ్ మంత్రివర్గం రాజీనామాకు పోర్చుగల్ అధ్యక్షుని ఆమోదం

నూతన ప్రధానిగా అజెవిడో నేడే పదవీస్వీకారం

లిస్బన్, సెప్టెంబరు 7— జనరల్ వాస్కో గోన్‌సాల్వెజ్ నాయకత్వాన వున్న కమ్యూనిస్టు అనుకూల మంత్రివర్గం రాజీనామాను అధ్యక్షుడు ఫ్రాన్సిస్కోలా కాస్టా గోమెజ్ ఆమోదించినట్టు నేటి ఉదయం జారీఅయిన అధికార ప్రకటన పేర్కొంటున్నది.

1974 సైనిక విప్లవం తర్వాత ఏర్పడిన తాత్కాలిక మంత్రివర్గంలో ఇది అయిదవది. గోన్‌సాల్వెజ్ అధ్యక్షతన నిన్న సమావేశమైన విస్తృత మంత్రివర్గం రాజీనామాను సమర్పించారు.

అడ్మిరల్ విన్సెంట్ రోడ్రిగ్స్ అజెవిడోను ప్రధానిగా అధ్యక్షుడు గోమెజ్ నియమించిన తర్వాత గత వారం రోజులుగా గోన్‌సాల్వెజ్ మంత్రివర్గం ఆపద్ధర్మ ప్రభుత్వంగా వ్యవహరిస్తూ వచ్చింది. దేశంలో ఏర్పడినరాజకీయ పరిస్థితి దృష్ట్యా "మంత్రివర్గం రాజీనామాను ఆమోదించడం జరిగిం"దని అధికారప్రకటన పేర్కొంటున్నది.

పదవీచ్యుతుడైన గోన్ సాల్వెజ్‌కు తమ మద్దతును వ్యక్తంచేయడానికి "గౌరవానికి సంబంధించిన కారణాల"వల్ల మంత్రివర్గ సభ్యులందరూ కూడా ఆయనతో బాటే వైదొలగాలని నిర్ణయించుకొన్నట్టు తెలుస్తున్నది.

నిన్నటి మంత్రివర్గ సమావేశంలో వారీ నిర్ణయం గైకొన్నారు.

ప్రధాని గోన్ సాల్వెజ్‌కు ఉద్వాసన చెప్పడంతో పోర్చుగల్ విప్లవంలో నూతన దశ వచ్చినట్టు సర్వత్రా చెప్పడానికై దేశంలోని అటు ప్రధాన రాజకీయపార్టీల నాయకులలో అధ్యక్షుడు గోమెజ్ నిన్న వేర్వేరుగా చర్చలు జరిపారు.

చర్చలు ప్రధానంగా సోషలిస్టులు, పాప్యులర్ డెమోక్రాట్లు, కమ్యూనిస్టులతో జరిగాయి.

ఫాసిస్టు నియంతృత్వాన్ని కూలద్రోసిన అనంతరం ఆరవ మంత్రివర్గంలో ప్రధానిగా అజెవిడో రేపు అధికారపూర్వకంగా పదవీ బాధ్యతలు చేపడతారు.

1974 ఏప్రిల్ 25 న ఏర్పడిన సైనిక పాలక మండలిలో సభ్యుడుగా ఇంత కాలంగా వుంటున్న అడ్మిరల్ అజెవిడో నేపథ్యంలో వుంటూవచ్చినందున దేశంలో ఆయన గురించి అంతగా తెలియదు.

17 సంవత్సరాల వయసులో నౌకాదళంలో చేరిన అజెవిడో వయస్సు ఇప్పుడు 58 సంవత్సరాలు.

ఆయన అనేక యుద్ధ నౌకలకు కెప్టెన్‌గా, నౌకాదళ శిక్షణ సంస్థల అధినేతగా లండన్‌లోని పోర్చుగల్ రాయబార కార్యాలయంలో సలహాదారుగా పనిచేశారు.

ఆయన రాజకీయంగా వామపక్ష దృక్పథం కలవారు.

భూటాన్ రాజు ఇండియా పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7— భూటాన్ రాజు జిగ్మెనింఘే వాంగ్‌చుక్ భారత దేశంలో పర్యటన నిమిత్తం సెప్టెంబర్ 10 వ తేదీన ఇక్కడికి రానున్నట్టు నేడు అధికారపూర్వకంగా ప్రకటించారు. ఎంభొమ్మిది సంవత్సరాల వయస్సుగల ఈ రాజు క్రిందటి సంవత్సరం జూన్‌లో పట్టాభిషిక్తుడైన తర్వాత భారతదేశాన్ని సందర్శించడం ఇది రెండవ పర్యాయం.

భూటాన్‌రాజు భారత రాజధానిలో నాలుగైదురోజులు వుంటారు. ఆయన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో, విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చవాన్‌తో చర్చలు జరుపుతారు. ఆయన భారత ప్రభుత్వంతో ఆర్థిక వ్యవహారాలు నిర్వహించే వివిధ శాఖల మంత్రులతో కూడా సంప్రతింపులు జరుపుతారు.

'అల్లూరి సీతారామరాజు'కు అత్యుత్తమ చిత్రం అవార్డు

'ఓ సీత కథ', 'తీర్పు'లకు ద్వితీయ, తృతీయ స్థానాలు: మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 7—1974వ సంవత్సరానికి "అల్లూరి సీతారామరాజు" అత్యుత్తమ చిత్రంగాను, "ఓ సీత కథ" ద్వితీయ ఉత్తమ చిత్రంగాను, "తీర్పు" తృతీయ ఉత్తమ చిత్రంగాను ఎన్నికైనవి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ తొలి చిత్ర నిర్ణాయక సంఘం ఈ నిర్ణయాలు చేసినట్టు, రాష్ట్ర ఆర్థిక, సమాచార శాఖల మంత్రి శ్రీ పి.రంగారెడ్డి ఈరోజు ఒక ప్రకటనలో తెలియజేశారు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి అధ్యక్షులుగాను, శ్రీయుతులు గోరాశాస్త్రి, తుర్లపాటి కుటుంబరావు, డాక్టర్ ఎస్. శ్రీదేవి, శ్రీమతి శ్రీ రాజ్యం నిన్లా సభ్యులుగాను వున్న నిర్ణాయక సంఘం పోటీకి వచ్చిన 22 తెలుగు చిత్రాలను పరిశీలించి ఈ ఎంపిక చేశారు.

అత్యుత్తమ కథగా "తాతమ్మ కల", ద్వితీయ ఉత్తమ కథగా "మనుషులు—మట్టిబొమ్మలు" నిర్ణయించారు.

బాలల చిత్రాలు, విద్యావిషయక చిత్రాలు ఏవీ పోటీకి రాలేదు. డాక్యుమెంటరీ చిత్రాలలో ఒక్కటి కూడా ఐహుమతి పొందలేదు.

పెక్కు రాష్ట్రాలలో వ్యవసాయ కార్మికుల కనీసపు వేతనాల హెచ్చింపుకు చర్యలు

వాటిని అమలుజరపడానికి ప్రత్యేక యంత్రాంగం కూడా ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7—అత్యయిక పరిస్థితి ప్రకటన అనంతరం పెక్కు రాష్ట్రాలలో వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను పెంచడమేకాక, దానిని అమలుజరపడానికి ప్రత్యేక యంత్రాంగాన్ని సైతం ఏర్పాటుచేయడం జరిగిందని యు. ఎస్. ఐ. వార్తాసంస్థ జరిపిన సర్వేవల్ల తెలుస్తున్నది.

పెక్కు రాష్ట్రాలు వ్యవసాయ కార్మికులకు ఇళ్ళ స్థలాలు లభించేయడానికి, వారికి ఋణ విముక్తి కల్పించడానికి కార్యక్రమాలను త్వరితగతిన అమలు జరుపుతున్నాయని కూడా ఈ సర్వేలో చెల్లడైనది.

సవరించిన కనీస వేతనాల విషయంలో రాష్ట్రానికి, రాష్ట్రానికిమధ్య లేదా లున్నాయి. కేరళలో వయోజనుడైన కార్మికుడికి రోజుకు ఎనిమిది రూపాయలు లభిస్తుంది, పంజాబ్, హర్యానాలలో అది 7 రూపాయల 70 పైసలు. ఇక తమిళనాడులో కార్మికుడి కనీసవేతనం రెండు రూపాయలనుంచి మూడు రూపాయల దాకా ఉన్నది.

ప్రెసిడెంట్ రూల్ మాదిరిగా వ్యవసాయ కార్మికులకు సంక్షేమ నిధి ఒక్క కేరళలో మాత్రమే ఉన్నది. ఇతర రాష్ట్రాలు కూడా ఆ పథకం అమలుకు శాసనం గురించి ఆలోచిస్తున్నాయి.

వ్యవసాయ కార్మికుల పనిగంటల పరిమితి విధించే శాసనాలు పెక్కు రాష్ట్రాలలో లేవు.

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను, రాష్ట్రాన్ని మూడు మండలాలుగా విభజించి వేర్వేరుగా నిర్ణయించారు. వయోజనుడైన పురుష కార్మికునికి ఆయా మండలాలలో సంవత్సరానికి 800, 1000 1200 రూపాయలుగా ఉంటూవచ్చాయి. వాటిని ఇప్పుడు 900, 1100, 1400 రూపాయలకు పెంచుతూ ఈ నెల ఆరవ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలను అమలుజరిపేందుకై కార్మిక శాఖ అధికారులను, ఫ్లాన్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లను, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను, గ్రామాభివృద్ధి అధికారులను కనీసవేతనాల ఇన్‌స్పెక్టర్లుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించింది.

రాష్ట్రంలోని 68 లక్షల 29 వేల వ్యవసాయ కార్మికులలో అత్యధిక సంఖ్యాకుల ఆర్థిక పరిస్థితి దుర్భరంగా వున్నది.

15 లక్షల మంది వ్యవసాయ కార్మికులకు ఇంకా ఇళ్ళ స్థలాలను సమకూర్చవలసివున్నదని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ఈ కార్యక్రమం అమలు జరపడానికి 60 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి.

ఐదవ ప్రణాళికాంతంలోగా వారందరికి ఇళ్ళ స్థలాలు సమకూర్చాలని దృఢ సంకల్పంతో ఉన్నట్టు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటించి ఉన్నారు.

బాలల సమగ్ర వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం పథకం

రాష్ట్ర స్థాయి సభ వీడ్కోలు సమావేశంలో శిశు సంక్షేమ మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 7— అరవై సంవత్సరాలలోపు వయస్సుగల పిల్లల ఆరోగ్యకరమైన పెరుగుదలకు, సమగ్రమైన వికాసానికి రాష్ట్రప్రభుత్వం సమగ్ర వికాసం, సేవా ఎదకాన్ని పెద్ద ఎత్తున ప్రారంభించినట్టు రాష్ట్ర సమాజ శిశు సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి నేడిక్కడ ప్రకటించారు.

బాలలకు పౌష్టికాహారం సప్లయి, వ్యాధి నిరోధక చర్యలు గైకొనడానికి ఈ పథకంలో ప్రాముఖ్యమివ్వడం జరుగుతుందని అన్నారు.

శిశు సంక్షేమ జాతీయ విధానంపై రెండు రోజులపాటు జరిగిన రాష్ట్రస్థాయి సభ నేటితో ముగిసింది. ఈ సందర్భంలో వీడ్కోలు ప్రసంగం చేస్తూ ఆలాఅన్నారు.

పిల్లలు కాయకష్టంచేసి పొట్ట పోసికొనుటనే దుస్థితి రాకుండా చేయడంలో స్వచ్ఛంద సేవా సంస్థలు, పౌర పరిషత్తులు కీలకమైన పాత్ర నిర్వహించాలని ఆమె అన్నారు.

1948 సంవత్సరం ఫ్యాక్టరీలబట్టం క్రింద ఫ్యాక్టరీలలో పిల్లల పనిచేయడాన్ని నిషేధించడం జరిగిందని, అయినా ఫ్యాక్టరీలు, ఇతర వ్యాపారసంస్థలలో ఇంకా పిల్లలు పనిచేస్తున్నారని, ఇది ఆందోళనకరమైన విషయమని శ్రీమతి లక్ష్మీదేవి అన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జాతీయ విధానానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం శిశు సంక్షేమ మండలిని నెలకొల్పినదని ఆమె ప్రకటించారు.

శిశు సంక్షేమ సర్వీసుల గురించి ప్రస్తావిస్తూ దేశంలో సేవా కార్యక్రమాలు పెరిగినా అవన్నీ వ్యక్తి లేదా కొందరికి సహాయం చేయడానికి మాత్రమే సంకల్పించినవని, మొత్తంమీద సమాజానికి ప్రయోజనం కల్పించేందుకు నిర్దేశించినవి కావని శ్రీమతి లక్ష్మీదేవి అన్నారు.

శ్రీ ఎం. వి. రాజగోపాల్, డాక్టర్ ఎస్. శ్రీదేవి, డాక్టర్ పి. తిరుమలరావు, శ్రీమతి కామేశ్వరి ప్రభృతులు ప్రసంగవ్యాసాలు సమర్పించారు.



1975 సెప్టెంబర్ 8 సోమవారము
శ్రీ దాక్షిణ నామ సంవత్సర -
భాద్రపద శు॥ తదియ: సా॥ 6-14
హస్త: సా॥ 11-40
వర్జ్యము: రా॥ 7-10 నుంచి 8-40 వరకు

* * *

1975 సెప్టెంబర్ 9 మంగళవారం
శ్రీ దాక్షిణ నామ సంవత్సర
భాద్రపద శు॥ చవితి: మ॥ 3-58
చిత్త: ఉ॥ 10-09
వర్జ్యం: మ॥ 3-26 నుంచి 4-57వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

"ప్రతిఒక్కరూ క్రమశిక్షణతో వ్యవహరించాలి"

జగ్గడిగుంటపాలెంలో శ్రీమతి జయప్రద ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, సెప్టెంబరు 7— "సమాజంలోని ప్రతివ్యక్తి దేశభక్తి, క్రమశిక్షణ సమైక్యతాదృక్పథంతో కలసికట్టుగా కృషి చేసినప్పుడే మనం సంపాదించుకున్న స్వాతంత్ర్యం సార్థకమవుతుంది. గ్రామసీమలు దేశానికంతటికి గుండెకాయ వంటివి. ఆర్థిక, సాంఘిక రంగాలలో అభివృద్ధి అట్టి గ్రామసీమలనుంచే ప్రారంభంకావాలి. ధైర్యసాహసాలతో నిర్మాణాత్మక కృషి జరగాలి" అని ఆంధ్ర కోస్తా జిల్లాల అభివృద్ధి ప్లానింగ్ మండలి అధ్యక్షురాలు శ్రీమతి బి. జయప్రద మొన్న సాయంకాలం ఇక్కడికి సమీపానగల జగ్గడిగుంటపాలెంలో విద్యుద్దీపాల ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

ప్రముఖ కాంగ్రెసు నాయకులు శ్రీ నన్నపనేని వెంకట్రావు ప్రసంగిస్తూ నేటికిక్లిష్ట పరిస్థితులనుంచి దేశం బయటపడాలంటే కాంగ్రెసుపార్టీ, ఇందిరాగాంధి నాయకత్వాన్ని బలపర్చవలసిన అవసరాన్ని గూర్చి నొక్కి వక్కాణించారు.

పంచాయితీ సర్పంచ్ వందన సమర్పణతో సభ ముగిసినది. తదనంతరం రాత్రికి తెనాలిలో శ్రీమతి బి. జయప్రద గౌరవార్థం శ్రీ జి. పల్లిభాట్టనరావు విందు చేశారు. విందు అనంతరం శ్రీమతి బి. జయప్రద హైదరాబాద్ బయలుదేరారు.

గుడివాడలో చిత్రకళా కేంద్రం

శ్రీ ఎస్. వి. రామారావు సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, సెప్టెంబరు 7— స్థానిక బార్ అసోసియేషన్ సమావేశం సంస్థ అధ్యక్షులు శ్రీ జి. ఎస్. ఆర్. ఆంజనేయులు అధ్యక్షతన ఇటీవల జరిగినది. అమెరికాలో చిత్ర కళాచార్యుడుగా పని చేస్తున్న శ్రీ ఎస్. వి. రామారావు ప్రధాన అతిథిగా సమావేశంలో పాల్గొంటూ 'మేధావులు-కళ' అనే అంశంపై ప్రసంగించారు. గుడివాడలో కూడా ఒక చిత్రకళా కేంద్రాన్ని స్థాపించాలని, అందులో ప్రసిద్ధ చిత్రకారుల చిత్ర పటాలను ప్రదర్శించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కార్యదర్శి శ్రీ టి. ఎల్. నారాయణ వందన సమర్పణ చేశారు.

గురజాడ గ్రామంలో ఏడాది పాటు ఉచితంగా చికిత్స

ఉయ్యూరు రోటరీ క్లబ్బు ఆదర్శ కృషి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంటాడ, సెప్టెంబరు 7— కృష్ణా జిల్లా ఉయ్యూరు సమీపికి చెందిన గురజాడ గ్రామంలో మొన్న ఉయ్యూరు రోటరీ క్లబ్‌వారి ఆధ్వర్యాన క్లబ్ ప్రెసిడెంటు శ్రీ ఇ. జగన్నాథరావు అధ్యక్షతన రోటరీ క్లినిక్ మందిరం సమావేశం జరిగినది.

గురజాడలో 1974 ఆగస్టు 14వ తేదీన రోటరీ క్లినిక్‌ను స్థాపించి ఇప్పటివరకు నిర్వహించి, ప్రతి ఆదివారం ఉదయం నాలుగుగంటలపాటు పేదలకు ఉచితంగా సేవచేసి, మొత్తం 1712 మంది రోగులకు చికిత్సలు చేశారు.

ఉచిత వైద్య సేవలో ఉయ్యూరులోని ప్రముఖ డాక్టర్లు సర్వశ్రీ వీరంకి నాగేశ్వరరావు, డి. జితేంద్రబాబు, చంద్రశేఖరరావు, శివరామకృష్ణయ్య, అరుణ, అరుణకుమారి, వి. సోమయాజులు పాల్గొన్నారు.

కల్పించిన సదుపాయానికి రోటరీ క్లబ్ వారికి పంచాయతీ సర్పంచ్ శ్రీ గురజాడ వెంకటేశ్వరరావు, శ్రీ పాలేటి లక్ష్మణస్వామి ధన్యవాదాలను తెలిపారు.

క్లబ్బు సెక్రటరీ శ్రీ ఉపద్రష్ట్య, డాక్టరు వీరంకి నాగేశ్వరరావు, శ్రీ జగన్నాథరావు గ్రామస్థుల సహకారానికి కృతజ్ఞతలను తెలిపారు.

ఇకనుంచి ఉచిత వైద్య శిబిరం ఉయ్యూరు కె.సి.పి. వర్క్సు యూనియన్ ఆఫీసులో పెట్టడానికి నిర్ణయించినారు.

శ్రీ చల్లా శేషావతారశర్మ, శ్రీ టి. రామమోహనరావు కూడా సభలో మాట్లాడారు.

శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ కొత్త పదవిపట్ల హర్షం

విజయవాడ, సెప్టెంబరు 7— శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ చైర్మన్ అయినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ విజయవాడ శాఖ హర్షం వ్యక్తం చేసింది.

కార్యదీక్ష, దక్షతగల శ్రీ ప్రసాద్ అధ్యక్షుడుగా ఫైనాన్షియల్ కార్పొరేషన్ రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి నూతన ప్రోత్సాహంతో కృషిచేయగలదన్న ఆకాంక్షను కౌన్సిల్ గౌరవకార్యదర్శి శ్రీ వి. ఎస్. ప్రకాశరావు ఒక ప్రకటనలో వ్యక్తంచేశారు.

శ్రీ ప్రసాద్ ప్రోత్సాహంతో రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు పెక్కు నెలకొనగలవనడంలో తమకు సందేహం లేదని, ఆయన ఇటీవల చేసిన విధాన ప్రకటనలే అందుకు విదర్శనమని శ్రీ ప్రకాశరావు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

గుంటూరులో హిందీ ప్రమాణ పత్ర వితరణోత్సవం

గుంటూరు, సెప్టెంబరు 7— ఇటీవల మాజేటి గురవయ్య హైస్కూలులో జరిగిన పట్టణ హిందీ ప్రచార సమితి ప్రమాణ పత్ర వితరణోత్సవ సభకు గుంటూరు జిల్లా విద్యా శాఖాధికారి శ్రీమతి శారదా హెచ్. రావు అధ్యక్షత వహించారు.

సంఘం అధ్యక్షులు శ్రీ గుడివాడ పుల్లారావు స్వాగత సంఘం కార్యదర్శి శ్రీ సి.హెచ్. కె. పారనాథశర్మ వివేదికను సమర్పించారు. శ్రీ పి. సూర్యనారాయణ ప్రసంగించారు. శ్రీ డి. లింగేశ్వరరావు వందనసమర్పణం చేశారు.

సరోజినీదేవి ఆస్పత్రి "ఐ బ్యాంకి" కృషి

హైదరాబాదులోని సరోజినీదేవి నేత్ర వైద్యశాలలో ఈనెల తొమ్మిదిన జరిగే నేత్రనిధి బ్యాంకి ఉత్సవాలలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ పాల్గొంటారు. ఉత్సవ కార్యక్రమాలకు రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎన్. చెంచులరెడ్డి అధ్యక్షత వహిస్తారు. సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు ప్రసంగిస్తారు.

అంధులకు దృష్టిని ప్రసాదించడానికై వారికి కనుగుడ్లను అతికించేపద్ధతుల ఆవిష్కరణలో ఉద్రేకంతోపాటు గగుర్పాటు కలిగించే నాటక ప్రక్రియ, సౌధారణంగా భారతదేశంలో అంధత్వం వ్యాధులు. "కార్నియా" మొదలైన లోపాల కారణంగా వస్తున్నాయి. కనుగ్రుడ్లు ముందు భాగం (కనుపాప) దృష్టిని ప్రసరింపచేసే దర్పణం వంటిది.

చాలమందికి మసూచి, ట్రచోమ, ఏ. విటమిన్ లోపం కారణంగా అంధత్వం సంప్రాప్తిస్తున్నది.

ప్రపంచ జనాభాలో 120 లక్షల మంది అంధులు వున్నారు. వారిలో 50 లక్షల మంది భారత దేశంలోనే వున్నారు. ఒక్క ఆంధ్రప్రదేశ్ జనాభాలో ఐదులక్షల మంది అంధులు వున్నారు వారికి అంధత్వంతొలగింది దృష్టి ప్రసాదించేందుకై వారి కండ్లకు కనుగుడ్లను అమర్చడంగాని లేకపోతే ప్లాస్టిగాని అవసరం అయివున్నది.

1964 సంవత్సరంలో సరోజినీదేవి నేత్ర వైద్యశాల సూపరింటెండెంటు పద్మశ్రీ డాక్టరు వి. శివారెడ్డి అధ్యక్షతన నేత్రనిధి బ్యాంకిని ఇక్కడి ప్రారంభించారు. ఈ బ్యాంకి కమిటీకి శ్రీ టి. ఎల్. కపాడియా కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.

ఈ కమిటీ నేత్ర నిధి బ్యాంకికి కనుగుడ్లను సేకరించడంలో ఎంతో కృషి చేస్తున్నది. శ్రీ టి. ఎల్. కపాడియా ఒక ధర్మనిధి ట్రస్టు సంస్థను ప్రారంభించారు.

అంధులకు దృష్టిని ప్రసాదించడానికై మృతుల నుంచి అధిక సంఖ్యలో కనుగుడ్లను సేకరించడానికై పలసిన సౌకర్యాలను ఈ ట్రస్టు కటగచేస్తుంది.

రాష్ట్ర కార్నియల్ గ్రాఫ్ట్ ఆక్ట్

1969 డిసెంబరు నెలలో రాష్ట్ర శాసన సభ కార్నియల్ గ్రాఫ్ట్ బిల్లును ఆమోదించి దానిని చట్టంగా రూపొందించింది.

ఈ చట్టరీత్యా అనాథ మృత కళేబరాల నుంచిగాని, తమ మరణానంతరం కండ్ల విరాళంగా ఇవ్వడానికి ఇష్టపడిన దాంల పద్దనుంచిగాని కనుగుడ్లను తీసుకొనడానికి అధికారం సంక్రమిస్తుంది.

విశాఖపట్నం, వరంగల్లు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, తిరుపతి పట్టణాలలోని ప్రభుత్వ ఆసుపత్రులలోను రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్‌లోని సరోజినీ నేత్ర వైద్యశాలలోను నేత్ర నిధి బ్యాంకులు ఏర్పాటు అయ్యాయి.

నేత్ర విరాళాలు

దేశంలో ఒక నేత్ర నిధి బ్యాంకిని నిర్వహించడంలో ఎదురయ్యే ప్రధాన సమస్యల డోనర్ మెటీరియల్ కొరత. ప్రస్తుతానికి "గడలెర్" మెటీరియల్ ఉపయోగించడం జరుగుతున్నది ఆస్పత్రులలో ఒక వ్యక్తి మరణించిన తదుపరి ఆరు గంటలలోపల వాని కనుగుడ్లను తీసుకొందేనే వాటిని అంధులకు అమర్చడానికి వీలుంటుంది. ఆస్పత్రులలో ఆ విధంగా మరణించే అనాథల సంఖ్య చాల స్వల్పంగా వుంటున్నది.

డోనర్ మెటీరియల్ కొరతను అధిగమించేందుకు తమ మరణానంతరం కనుగుడ్లను విరాళంగా ఇచ్చేందుకు వాతలు బయ్చికంగా ముందుకు రావడం అవసరం. అయితే ఇంతవరకు ఈ నేత్ర దానాలు స్వల్పంగానే వుంటున్నాయి. మత సాంఘిక దురభిప్రాయాలు, సరియైన విద్య లేకపోవడం ఇందుకు కారణం.

నేత్రనిధి బ్యాంకికి కండ్లు దానం ఇవ్వడానికి కార్నియల్ గ్రాఫ్ట్ చట్టం చట్టరీత్యా అధికారం ఇచ్చింది.

ఒక వ్యక్తి మరణించిన తదుపరి అతని కనుగుడ్లు అతనికి ఎందుకు పనికి రాకుండా పోతాయి. వాటిని ఒక అంధ రోగికి అమర్చితే అతనికి దృష్టిచ్చి ప్రపంచానికి ఉపయోగపడే పౌరుడుగా రూపొందడానికి వీలు కలుగుతుంది.

ఒకని నేత్రాలను అతని మరణానంతరం విరాళంగా ఇవ్వడానికి అతను జీవించి వుండగా నోటిమాటగా అనుమతి పొందిన మరొక వ్యక్తి వాటిని దానం ఇవ్వడానికి అవకాశం వున్నది. ఆ విధంగా విరాళ రూపంలో అందిన కనుగుడ్లను ఒక అంధుని కండ్లకు అమర్చడం జరుగుతున్నది. మృతిచెందిన వ్యక్తి సమీప బంధువులు మృతుని తరఫున ఇందుకు లిఖిత పూర్వకంగా తెలుపవచ్చును. ఈ విధంగా అందే కనుగుడ్లను ఉచిత కానుకలుగా సరిగా పరిగణించడం జరుగుతుంది. కనుగుడ్లను విరాళం ఇచ్చేదాతలకుగాని లేక వాటిని స్వీకరించడానికి ఫీజు అంటూ లేదు.

నగరంలో ఎవరైనా ఒక అనాథవ్యక్తి మృతి చెందినట్లు ఆస్పత్రి సూపరింటెండెంటు నుంచి సమాచారం అందగానే సరోజినీదేవి నేత్ర వైద్యశాల మెడికల్ ఆఫీసర్ అక్కడికి వెళ్ళి మృతుని కనుగుడ్లనులేనికొని వాటిని నేత్రనిధి బ్యాంకులో భద్రపర్చడం జరుగుతున్నది.

అంధుని కండ్లకు కనుపాపను మాత్రం అమర్చడం జరుగుతుంది. పూర్తిగా దెబ్బతిన్నకండ్లకుమరొకరి కండ్లనుఅమర్చడం సాధ్యంకాదు. దీనిగురించి పలుపురు సరోజినీదేవి నేత్ర వైద్యశాల అధికారులను తరచు అడిగి తెలుసుకోవడం వున్నది. కన్ను అన్నివిధాల బాగుండి కార్నియా దెబ్బతిన్నవారికి మాత్రం దృష్టి తెప్పించడానికి ప్రయత్నించడం జరుగుతుంది.

వ్యాధులవల్ల దృష్టి కోల్పోయినవారికి దీని వల్ల ప్రయోజనం ఏమీ వుండదు. వారి కండ్లకు కార్నియా అమర్చడానికి అవకాశంలేదు.

సరోజినీదేవి ఆస్పత్రిలో ఇంతవరకు సుమారు500మందిఅంధులకు ఈప్రక్రియ ద్వారా దృష్టిని ప్రసాదించడం జరిగింది. ఇంకా 600 మంది దృష్టి ప్రసాదంకోసం వేచివున్నారు.

— డాక్టర్ పి. శివారెడ్డి

జిగ్గయ్యపేటలో మలేరియా వ్యాధి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

జగ్గయ్యపేట, సెప్టెంబరు 7— ఈ సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ నుంచి జగ్గయ్యపేటలో యింతవరకూ అరుకేసులు మలేరియా వ్యాధికి చెందినవిగా ధృవీకరించినట్లు చట్టుప్రక్కల గ్రామాలలో 61 కేసులు మలేరియాకు చెందినవిగా గుర్తించినట్లు జాతీయ మలేరియా నివారణ కార్యక్రమానికి చెందిన స్థానిక విజిటర్స్ ఇన్‌స్పెక్టరు "ఆంధ్రజ్యోతి" విలేకరికి తెలియచేశారు. పట్టణంలో మలేరియా వ్యాపించి వున్నదని. ముదుగునీరు నిలువ వుండడంవల్ల మలేరియా, ఫైలేరియా వ్యాధులను కలిగించే దోమలు వృద్ధి చెందుతున్నాయని వివరిస్తూ ఆయన మురుగు గుంటలను, నిలువవున్న నీటిని తొలగించడం అత్యవసరమన్నారు

వత్సవాయి, గంధ్రాయి గ్రామాలకూడా మలేరియా బాగా వ్యాపించి ఆయన తెలిపారు.

ఆత్యయిక స్థితిలో రైల్వేశాఖ బహుముఖ ప్రగతి

ఇరవై అంశాల అత్యవసర ఆర్థిక పథకం రైల్వేలను అవరించిన సమస్యలను పరిష్కారంగా ఎదుర్కొనే విధానాన్ని సూచిస్తుంది. ప్రయాణీకుల, వస్తు రవాణాను మెరుగుపరచడం, శిక్షణకై అధిక సంఖ్యలో అప్రెంటిస్‌లను భర్తీ చేయడం, రైల్వే సాధనసంపత్తి తస్కరించబడకుండా కాపాడడం ఈ పథకం లక్ష్యం.

ఆత్యయిక పరిస్థితి నెలకొనడంతో రైల్వేలు, బాధ్యతలు బహుముఖంగా పెరిగి యావత్తు పథకాన్ని స్వీకరించి చిత్తశుద్ధితో అమలుజరప నారంభించాయి. పర్యవసానంగా ఆత్యయిక పరిస్థితి ప్రకటించిన నెలరోజులలోనే అశావహమైన ఫలితాలు సాధించబడినాయి.

టిక్కెట్టులేని ప్రయాణాలను, అలారం గొలుసు దురుపయోగాన్ని, రైల్వేలలో చౌర్యాన్ని అరికట్టడానికి పెద్దయెత్తున సామూహిక దాడులు ఆరంభమయ్యాయి. ఈ నేరాలను తుడిచిపెట్టడానికి జరిగిన దాడులలో రైల్వేల స్టేట్ మంత్రి, ఉప మంత్రి, రైల్వేబోర్డు, మండలాలలోని సీనియర్ అధికార్లు మున్నగు అగ్రశ్రేణి అధికార్లందరు పాల్గొన్నారు. ఈ కృషిలో స్థాయీ స్వచ్ఛంద సేవాసమితి, సాంఘిక సంస్కరణల సమితి మొదలైన అనధికార సంస్థల సహకారం కూడా స్వీకరించబడింది. ఈ విస్తృత కృషి ఫలితంగా రైల్వేలలో నేరాలను గణనీయంగా అరికట్టడం జరిగింది.

టిక్కెట్టులేని ప్రయాణాలపై ఆంక్ష

రైల్వేలలో టిక్కెట్టులేని ప్రయాణాలను అరికట్టడానికి దేశమంతటా అత్యున్నత స్థాయిలో అకస్మికదాడులు నిర్వహించారు.

టిక్కెట్టులేని ప్రయాణీకులపై అగ్నేయ రైల్వే గత జులై నెలలో 515 ప్రత్యేక దాడులు నిర్వహించగా 50,000 మంది వ్యక్తులు పట్టబడడం, వారినుంచి జరిమానాల రూపంలో నాలుగు లక్షల రూపాయలు వసూలు చేయడం జరిగింది.

ఆగస్టు నెలలోని మొదటి పాతిక రోజుల్లో నిర్వహించిన 405 దాడుల్లో, 1.5 లక్షల అక్రమ ప్రయాణీకులు పట్టబడ్డారు. వారి నుంచి రు. 8.64 లక్షలు వసూలయ్యింది. జరిమానాలు చెల్లించని 3,000 మంది కైళ్ళ పాలయ్యారు.

అక్రమ ప్రయాణాలు అంతగా లేని దక్షిణ రైల్వేలో జరిగిన దాడులలో జరిమానాల క్రింద రు. 2.40 లక్షలు వసూలయ్యాయి. దక్షిణ మధ్య రైల్వే జరిపిన 414 దాడులలో 8,000 మంది నిర్బంధించబడగా వారి నుంచి బకాయిల రూపంలో ఒకటిన్నర లక్షల రూపాయలు వసూలయ్యాయి. 660 మందిని కోర్టులో విచారణ చేయగా 524 మందికి జైలు శిక్షలు విధించబడినాయి.

ఎడతెగని ఆకస్మిక దాడుల ఫలితంగా టిక్కెట్ల అమ్మకం 20 నుంచి 30 శాతం వరకు పెరిగింది. మధ్య రైల్వేలోని కొన్ని ప్రాంతాలలో టిక్కెట్ల అమ్మకం దాదాపు రెట్టింపు అయింది.

అగ్నేయ రైల్వేలో టిక్కెట్ల అమ్మకం 40 శాతం అధికమయింది. నెలవారీ సీజను టిక్కెట్ల అమ్మకం కూడ రమారమి మూడు రెట్లు పెరిగింది.

రికార్డు స్థాయిలో వస్తు రవాణా

రైల్వేల ద్వారా వస్తు రవాణా గత ఏప్రిల్, జూన్ మాసాలలో లేని విధంగా పెరిగి జులై మాసంలో మరింత ఉధృతం కాసాగింది. రైల్వే యార్డులు సరకుల గిడ్డంగులుగా మార్చబడి సరకులను ప్రజలకు దూరం కాకుండా గట్టి చర్యలు తీసుకోబడినాయి. వస్తువులు గమ్యస్థానాలకు చేరిన వారం రోజుల లోపల విడిపించుకోవాలని, లేకుంటే సత్వరబట్వాడా నిమిత్తం సూపర్‌బజార్లకు, సహకార పరపతి సంఘాలకు అందజేయబడే ప్రమాదం వుందని వర్తక, వ్యాపారులను హెచ్చరించడం జరిగింది.

గత సంవత్సరం పెండింగులోవున్న వ్యాగను అవసరాల సంఖ్య 89,000 కాగా, ఇప్పుడది 1,500కు పడిపోయింది. అగ్నేయ రైల్వే పరిధిలోనున్న ఉక్కు కర్మాగారాలు, సిమెంటు, రసాయనపరుపుల ఫ్యాక్టరీలు, కాగితం మిల్లులు, ఫారదీప్, విశాఖపట్టణం ఓడరేవులవద్ద మిగులు సంఖ్యలో వ్యాగనులు వున్నాయి. సాధారణంగా సగటున 250 వరకు జరిగే కంటెయినర్ల లోడింగును అగ్నేయ రైల్వే గత జులైలో 480కు పెంచి కొత్త రికార్డు సృష్టించింది.

దక్షిణ మధ్య రైల్వే సింగరేణి బొగ్గు గనుల నుంచి జులై నెలలో రోజూ 756 వేగనుల బొగ్గు రవాణా చేసింది. ఈ సంఖ్య జులై నెలచివరి పది దినాలలో 782కు పెరిగింది. హోస్పేట్—బళ్ళారి సెక్టారులో ఎగుమతి కుద్దేశించిన మడి ఇనుము భర్తీకై 266 వేగనులు ప్రత్యేకించడంతోపాటు 262 వేగనుల ద్వారా కర్మాగారాలు కోరిన యావత్తు కర్మాగారాలు సరఫరా చేయడం జరిగింది. గత సంవత్సరంలోని ఇదే నెలలో జరిగిన రవాణాకు దాదాపు మూడింతలు గల 3,430 వేగనుల ధాన్యం, బియ్యం ఆంధ్రప్రదేశ్ నుంచి పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాలకు రవాణా చేయబడ్డాయి. తక్కిన అహారపదార్థాల భర్తీకై 1,370కి పైగా వేగనులు సమకూర్చబడినాయి.

చోరీల నివారణకై దాడులు

పార్శెళ్ళను కోసి చిన్నచిన్నమొత్తాలలో వస్తువులను తస్కరించడం ద్వారా రైల్వేలకు కలుగుచున్న అపార నష్టం నివారణకై దాడులు ఉధృతం చేయబడినాయి. రైల్వే సొత్తును దోచిగిరించే సంఘవిద్రోహులతో చేతులు కలిపే సిబ్బందిని గాని, రక్షకదళ ఉద్యోగినిగాని లంతరాయిక భద్రతా చట్టంక్రింద నిర్బంధించవలసిందిగా రైల్వే మంత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

రైల్వేలలోని నిఘాశాఖను నికరమైన ఫలితాలను సాధించేటట్లు పునరుజ్జీవింప జేయవలసిన అవసరాన్ని గుర్తించాలని హెచ్చరించడం జరిగింది. రైల్వేయార్డులపైకాపలా లీచ్చతరంచేసి, నిరర్థకులను, దొంగముఠాలను, దొంగ వస్తువులను స్వీకరించేవారిని పట్టివేయడానికి తరచుగా దాడులు నిర్వహించబడుచున్నాయి.

ఈ ఏడాది మొదటి ఎనిమిది మాసాలలో అగ్నేయ రైల్వేలో నేరాలకింద 1885 కేసులు పట్టబడగా, 2,647 మందిని అరెస్టుచేశారు. రు. 2,70,000 విలువైన దొంగసొత్తు తిరిగి రాబట్టబడింది. ఖరగపూర్, సంత్రాగాచి, షాలిమార్, బిలాస్‌పూర్, కటక్, వాల్తేరులలో జరిగిన అనేక దాడులలో పోలీసుల సహకారంతో గత జులై 15 లోపల 75 మంది నేరస్తులను పట్టుకొన్నారు.

దక్షిణ మధ్యరైల్వేలో జులైలో పట్టివేసిన 120 కేసులలో రు.160 లక్షల విలువైన దొంగసొత్తును తిరిగి రాబట్టడం; 182 మంది నేరస్తులను, రక్షకదళ ఉద్యోగులతోసహా 38 మంది రైల్వే సిబ్బందిని అరెస్టుచేయడం జరిగింది. ఈ ఏడాది మొత్తం 815 కేసులు నమోదుకాగా, రు. 4.25 లక్షల విలువైన సొత్తు తిరిగి రాబట్టబడింది. అరెస్టయినవారిలో 16 మంది రైల్వే రక్షకదళ సభ్యులు. 133 మంది సిబ్బంది, 1,980 మంది బయటి వ్యక్తులు వున్నారు.

క్రమశిక్షణ, హాజరు, ఉత్పత్తి పెరగడంతో ఓవర్‌టైం ఎలవెన్సు తగ్గిపోయింది. ఫలితంగా అర్ధహూర్ వర్క్‌షాప్స్‌లో ఓవర్‌టైం అలవెన్సు మొత్తం 66 శాతం తగ్గిపోగా రాయెహూర్, వాగహూర్ వర్క్‌షాప్స్‌లో హర్షకరిగా నిర్మూలించబడింది. ఉ. ఒక్క వర్క్‌షాపుకిందే ఈ ఏడాది దాదాపు రు. 12 లక్షలు అదా రాగలదు.

ఉత్తర, దక్షిణ మధ్య రైల్వేలలోని వర్క్‌షాప్స్‌లో ఉత్పత్తి 12 నుంచి 15 శాతంవరకు పెరిగింది. ఝాన్సీలోని వర్క్‌షాపు పరమ్మతు సోపానమును ద్విగుణీకృతంచేసి 85 వేగనులకు, 16 ఇంజన్లకు పరమ్మతులు చేసింది. నాన్-ఫెరోస్ వస్తువుల వినియోగాన్ని తాళగించడంద్వారా కోటి రూపాయల మొత్తం అదా చేయబడింది.

పొదుపు చర్యలు

రైల్వేల అదాయాన్ని పెంపొందించడానికి వ్యయంలో దుబారాను అరికట్టడం, ఆదాయాభివృద్ధికి సరికొత్త మార్గాలు అన్వేషించడం, బొగ్గు, డీసెల్ వినియోగం తగ్గించడం, 'ఇన్వెంటరీలో' అధికపదించడం వంటి ప్రయత్నాలను చేపట్టడం జరిగింది. పరిపాలనలో, రవాణాలో, నిర్వహణలో పొదుపు హర్షకరమైన ప్రవేశపెట్టడానికి విప్లవాత్మక పరిశీలనలు అధ్యయనం చేయబడుతున్నాయి.

లోకోమోటివ్‌లు వినియోగించేబొగ్గు, డీసెల్ పరిమాణంపై నిశితమైన నిఘా చేయబడింది. దారి మధ్యన బొగ్గు దింపివేసే డ్రయివర్లను పట్టివేసి లక్షకానికి అలవాటుపడిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడినాయి. బొగ్గు, డీసెల్ చౌర్యానికి, అధిక వినియోగానికి కారణభూతులైన పన్నెండుమంది డ్రయివర్లను లగ్జేయరైల్వే, ఇతర సరిహద్దు రైల్వేలలో ఉద్యోగంనుంచి తొలగించారు.

తుక్కు తదితర పనికిరాని వస్తువులను గత ఆగస్టు 26న వేలంవేసి అగ్నేయ రైల్వే రు. 46 లక్షలు ఆర్జించింది. కొటి రూపాయల విలువగల 10,000 మెట్రిక్ టన్నుల రైలు పట్టాలను ఇతర మండిలకు అగ్నేయరైల్వే యిచ్చివేసింది.

ఇంతేగాక 93 లక్షల విలువగల డీసెల్, ఎలక్ట్రిక్ ఇంజన్ల విడిభాగాలను అగ్నేయరైల్వే ఇతర రైల్వేలకుఇచ్చింది. గతంలో అర్హత చేసిన కొనుగోళ్ళను పునఃపరిశీలించి కొన్నింటిని తగ్గించేవేయడంద్వారా రైల్వేకు రు. 56 లక్షలు మిగిలింది. ఈ పద్దింపు పూర్తయితే దాదాపు కోటి రూపాయలు మిగలవచ్చు.

లీవ్ర నిఘా నిర్వహణ

క్రాంతి కరిన పరిశ్రమ పెల్లివిడుచున్న వాతావరణాన్ని కలుషితంచేసే దేశద్రోహులు, సంఘవిద్రోహులు, దుష్ట సంస్థలపై తీవ్ర నిఘా వేసివుండడం జరిగింది. ఆనందమార్గ్, రాష్ట్రీయ స్వయంసేవక సంస్థలతో సంబంధాలు కలవని సందేహంకల సిబ్బందిపై నిఘావేసి వుంచవలసిందిగా రైల్వేమంత్రి అధికారులను హెచ్చరించారు. నిర్లక్ష్యం, అసమర్థత గల ధాగన్వాట్య భవనభేని 50 సంవత్సరాలకు పైబడిన సిబ్బందిని తక్షణం ఏరివేయవలసిందిగా ఉత్తర్వులు జారీచేయబడినాయి.

అత్యయిక పరిస్థితి నెలకొన్నప్పటి నుంచి అగ్నేయరైల్వేలో, 16 మంది రైల్వేరక్షకదళ సిబ్బందితోసహా మొత్తం 44 మందిని ఉద్యోగాలనుండి తొలగించివేశారు. వీరుగాక మరో ఎడుగురు ఉద్యోగులతో బలవంతంగా ఉద్యోగ విరమణ చేయించారు. 128 మంచి సస్పెండ్ కాగా, 9 మందిని అరెస్టుచేసి, 21 మంది సిబ్బందిపై చార్జిషీట్ దాఖలు చేశారు.

దొంగ చేర్లలో రిజర్వేషన్ సౌకర్యం వినియోగించేవారిపై కూడ దాడులు ఉధృతమయ్యాయి. జులై నెలలో 110 మందిని, ఆగస్టులో 73 మందిని పట్టివేశారు.

పాడిన టిక్కెట్లు తిరిగి విక్రయించే ఏడు దళాలను నిఘాశాఖ పట్టివేసింది. రవాణాలో వస్తువుల బరువును తగ్గించి చూపిన వైనం నిఘాశాఖ కనిపెట్టి లక్ష రూపాయల సష్టాన్ని అరికట్టింది.

దక్షిణ మధ్యరైల్వేలో అవినీతి ఆరోపణలక్రింద 19 మంది గెజిటెడ్, 74 మంది నాన్-గెజిటెడ్ అధికార్లపై నిఘా కేసులు తుది పరిశీలనలో వున్నాయి. అక్రమ చర్యలకు పాల్పడిన, లంచాలు స్వీకరించిన 123 మంది సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. 25 మందిని సస్పెండ్ చేసి, 26 మందిని అరెస్టుచేశారు. మొదటి తరగతి కోర్టులో అనుమతి అర్హతలేని వ్యక్తులను ప్రవేశపెట్టిన నేరంలోనూ ఉత్తర సరిహద్దు రైల్వేలో అడుగుడు ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్లను సస్పెండ్ చేశారు.

అత్యయిక, సంక్లిష్ట పరిస్థితులను రైల్వేలు ధైర్యంతో, ఎదుర్కొన్నాయి. దాతీయ పురోభివృద్ధిలో రైల్వేలు శక్తివంతమైన సాధనాలని ఋజువు చేయాలి. జులై ఒకటున ప్రధాన మంత్రి రేడియో ప్రసంగంలో చెప్పినట్టుగా పేదరికాన్ని తొలగించి శాంతి, సంపదలతో తులతూగే సరికొత్త యుగంలో అడుగిడడానికి దూరదృష్టితో, ప్రజా సంకల్పంతో, అడుగు జడపాదని క్రమశిక్షణతో ఎటతర కృషి సల్పడం ఒక్కటే మంత్రదండం.

అంతర్జాతీయ తెలుగు సంస్థ నిర్మాణంలో లోపం

"అంతర్జాతీయ తెలుగు సంస్థ"కు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఈ రోజు ప్రారంభోత్సవం చేయనున్నారు.

తెలుగు జాతి, తెలుగు సంస్కృతి, తెలుగు భాషలోని ఔన్నత్యాన్ని దేశస్థాయిలోను, అంతర్జాతీయ స్థాయిలోను పరిచయం చేయడానికి. భాషలో విస్తృతంగా పరిశోధనలు చేసి, సుసంపన్నం చేయడానికి సరిస్త ఒకటి అవసరమని ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా చేసిన తీర్మానాన్ని అమలులో పెట్టడం నేడు ప్రారంభమయింది.

అయితే తీర్మానంలో "అంతర్జాతీయ తెలుగు అధ్యయన సంస్థ" అని వుండగా, రిజిస్టరయిన సంస్థ పేర్లలో "అధ్యయన" అన్న పదం లేకపోవడంవల్ల తెలుగు సంస్థగానే మిగులుతుందా, అన్న అనుమానం కలుగుతున్నది.

"తెలుగులోని అన్ని రంగాలలోను పరిశోధనలు జరపాలని, దీనికి దేశీయ, అంతర్జాతీయ సంస్థలనుంచి, భాషా సంస్థల నుంచి సహకారం కోరాలన్నది" సంస్థ లక్ష్యాలలో ఒకటి.

పరిశోధనలకు అవసరమయిన పరిస్థితులు, వాతావరణం కల్పించడం, శిక్షణ ఇవ్వడం, విశ్వవిద్యాలయాలు వివిధ సంస్థలనుంచి-దీని స్వతంత్ర ప్రతిపత్తి దెబ్బతినకుండా-అవసరమయిన సహాయం రీసుకొనడం మరొక లక్ష్యం.

దేశంలోను, విదేశాలలోను అధ్యయన ఏర్పాటు చేయడం, యాత్రలు ఏర్పాటు చేయడం, చర్చలు, గోష్ఠులు నిర

10 లక్షల హెక్టార్లలో రాబీపంట కార్యక్రమం

—రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం

హైదరాబాద్, సెప్టెంబరు 7— ఈ రాబీ పంట కాలంలో అధిక రాలుబడి ఇచ్చే రకం వరి 7,25,000 హెక్టార్లలో పండించాలని ప్లానింగ్ కమిషన్ నిర్దేశించగా, 10 లక్షల హెక్టార్లలో ఈ కార్యక్రమాన్ని అమలు జరిపించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించింది.

అధికారవర్గాలు చెప్పిన దాన్నిబట్టి హామూలుగా రాష్ట్రంలో రాబీ పంట 8,00,000 హెక్టార్లలో పండిస్తారు. కాని, కిందటి రాబీపంట కాలంలో నాగార్జున సాగర్, కృష్ణ, గోదావరి ప్రాజెక్టుల నీటిలో 10,02,000 హెక్టార్లలో వరి పండించారు.

కిందటి రాబీపంట కాలంలో రాష్ట్రంలో 10,84,000 టన్నుల వరి పండింది. ఈ పంట కాలంలో అధిక పంట పండుటందని ప్రభుత్వం ఆశిస్తున్నది.

హామూలుగా రాష్ట్రంలో 10,35,000 హెక్టార్లలో జొన్న పండిస్తారు. ఈ రాబీ పంట కాలంలో 1,55,000 హెక్టార్లలో అధిక రాలుబడి ఇచ్చే రకం జొన్న పండించాలని సంకల్పించారు.

1978-79 నాటికి 90 50,000 టన్నుల ఆహారధాన్యాలు పండేందుకు వీలుగా, ఆంధ్రప్రదేశ్‌లో అయిదవ ప్రణాళిక కాలంలో 80,10,000 టన్నుల ఆహార ధాన్యాలు పండించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కిందటి రెండు సంవత్సరాలు రాష్ట్రంలో 80 60,000 టన్నుల ఆహారధాన్యాలు పండాయి. వర్షాభావ ప్రాంతాలలో కూడా మంచివర్షాలు కురిశాయికాబట్టి ప్లానింగ్ కమిషన్ నిర్దేశించిన లక్ష్యం కంటే అధికంగానే ఆహార ధాన్యాలు పండించగలమని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నది.

వరదబాధితుల సహాయార్థం మరి 18 లక్షల మంజూరు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7— వరద బాధితులను సహాయ కార్యక్రమాల నిమిత్తం బీహార్ (10 లక్షలు), ఒరిస్సా (5 లక్షలు, ఉత్తర ప్రదేశ్ (3 లక్షలు) రాష్ట్రాలకు మొత్తం 18 లక్షల రూపాయలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మంజూరు చేశారు

ఈ మూడు రాష్ట్రాలకు ఇంతవరకు మొత్తం 22 లక్షల 50 వేల రూపాయలను మంజూరు చేశారు.

ఢిల్లీవద్ద యమునా నది నీటిమట్టం పెరుగుదల

గత 24 గంటలలో కురిసిన కుంభి వృష్టివల్ల ఢిల్లీవద్ద యమునా నది నీటి మట్టం పెరిగిపోయింది.

గత నాలుగు రోజులుగా ప్రమాద స్థాయికి మించి ప్రవహిస్తున్న నీటిమట్టం నిన్న సాయంత్రం నుంచి నేటి ఉదయం లోగా మరి 35 సెంటిమీటర్లు పెరిగింది.

నది కట్టలను గంటు పడకుండా నివారించేందుకై అహోరాత్రులు అధికారులు కాపలాకాస్తున్నారు.

నాందేడ్ జిల్లాలో పంటల నష్టం

నాందేడ్ : గోదావరి నీటి వరదల వల్ల నాందేడ్ జిల్లాలో పంటలకు అపారంగా నష్టం కలిగింది.

నష్టాన్ని అంచనా చేయడానికై రాష్ట్ర అధికారులు ఆ ప్రాంతాలలో పర్యటిస్తున్నారు.

వర్ధాజిల్లాలోని కాయిలు, పర్తూర్ గ్రామాలలో వరదల వల్ల, ఇళ్ళుకూలడం వల్ల, ఒకే కుటుంబానికి చెందిన నలుగురితోసహా మొత్తం ఎనిమిది మంది మరణించారు.

ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు సత్తుపల్లిలో గవర్నమెంటు ఆసుపత్రికి ప్రారంభోత్సవం చేసిన తరువాత పటుంబనియంత్రణ గదిని పరిశీలిస్తున్న దృశ్యం

తూర్పు టర్కీ భూకంపంలో 250 మందికి పైగా మృతి

దియార్ బకిర్ (టర్కీ), సెప్టెంబరు 6— తూర్పు టర్కీలో నేటి మధ్యాహ్నం సంభవించిన ఘోరమైన భూకంపంలో వందలాది మంది మరణించారని, వెయ్యిమందికి పైగా గాయాలు తగిలాయని ప్రభుత్వ అధికారులు తెలిపారు.

లిస్ నిమీపంలో 250 మంది చనిపోయారని, వెయ్యి మందికి పైగా గాయాలు తగిలాయని సిరియా సరిహద్దులోని దియార్ బకీరు ప్రాంతం అధికారులు చెప్పారు. హఫ్రాలో చనిపోయిన వారి సంఖ్య బదని. అది ఇంకా పెరగవచ్చని కూడా వారు అన్నారు.

తూర్పు టర్కీ భూకంపంలో కనీసం వెయ్యిమంది మరణించారని అనధికార, ధృవపడని వార్తలు తెలుపుతున్నట్టు అంకారాలో ప్రభుత్వవర్గాలు చెప్పాయి. 1966 తర్వాత తీవ్రంగా భూమి కంపించడం ఇదే. అప్పుడు 2520 మంది చనిపోయారు.

ఎక్కువమంది ప్రజలు భోజనాలకు ఇళ్ళకు వచ్చిన సమయంలో, మసీదులో ప్రార్థనలకు వచ్చిన సమయంలో ఈ భూకంపం వచ్చినట్టు అధికారులు చెప్పారు.

దియార్ బకీర్ ప్రాంతం గవర్నరు శ్రీ నిజారికమల్ దీనిక్ పత్రికలవారితో మాట్లాడుతూ, 250 మంది చనిపోయినట్టు, మరి వెయ్యిమంది గాయపడినట్టు ధృవపడిందన్నారు.

గ్రామాలలో పెక్కు ఇటుక ఇళ్ళు కూలిపోయాయని ఆయన చెప్పాడు.

తమిళనాడు యూత్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. చిదంబరం సెప్టెంబర్ మూడవతేదీన మాట్లాడుతూ, క్రమశిక్షణతో హింసారహితంగా తాము జరుపుతున్న అవినీతి నిరోధక ఉద్యమం చట్టబద్ధమైన రాజకీయ కార్యక్రమమేనని పేర్కొన్నట్టు మద్రాసు వార్త.

కొత్తకార్యక్రమం అమలులో అధికారులు, అనధికారుల నిమగ్నత

మంత్రి శ్రీ లక్ష్మణదాస్ ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నల్గొండ, సెప్టెంబరు 7 — 20 అంశాల కార్యక్రమంలో పాల్గొంటున్న పథకాలను త్వరగా అమలు జరుపడంలో అధికార, అనధికార సంస్థలు నిమగ్నం కావలసిన అవసరాన్ని పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాస్ ఉద్ఘాటించారు.

నాగార్జునసాగర్‌వద్ద ఇటీవల జరిగిన నల్గొండ జిల్లా అధికారులు, అనధికార ప్రముఖుల సమావేశంలో మంత్రి ప్రసంగిస్తూ పైవిధంగా వుద్ఘాటించారు. వివిధ రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలను గురించి చర్చించడానికి ఈ సమావేశం ఏర్పాటయింది.

కలెక్టరు శ్రీ పి.పి విలియమ్స్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె. రంగారెడ్డి, సర్వశ్రీ రాజరత్నం, బి. కృష్ణారెడ్డి ప్రభృతులు, కొంతమంది జిల్లా అధికారులు చర్చలలో పాల్గొన్నారు.

గ్రామాల విద్యుదీకరణ సంగతిని మంత్రి ప్రస్తావించి ఆహార ధాన్యాలను ఇతోధికంగా పండించడానికి వీలుగా విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో పెట్టుబడులపై అధికారిక ప్రాముఖ్యం ఇవ్వవలసిందిగా అధికారులను కోరారు.

జిల్లాలోని హరిజనులు, చెనుకబడిన తరగతులవారికి నివేశన స్థలాలు ఇచ్చే కార్యక్రమం త్వరగా అమలు జరుపవలసిన అవసరతను మంత్రి ఉద్ఘాటిస్తూ, రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు.

పంచాయతీ సంస్థలు వేసుకొన్న లింక్ రోడ్లన్నింటిని, నిర్వహణ నిమిత్తం, ఎలక్ట్రిక్ ఎక్స్‌టెన్షన్ పనులు మారుస్తారని మంత్రి వెల్లడించారు.

పంచాయతీరాజ్ సంస్థలలో పెద్ద మార్పు వచ్చే అవకాశం కలగని మంత్రి అంటూ, సరిపోయే నిధులను అందజేయడంద్వారా వాటిని పటిష్టం చేస్తారన్నారు.

జిల్లాలో తవ్వించిన మంచినీటి దావులను సక్రమంగా నిర్వహించాలనే ప్రతిపాదనకు మంత్రి సమాధానం చెబుతూ అవసరమయిన డబ్బును అందజేయడం ద్వారా నిలిచిపోయిన పనులు త్వరగా జరిగేట్లు చూస్తామని హామీ యిచ్చారు.

బొంబాయి హైలో పెట్రోల్ త్రవ్వకం పనులు

నార్వేనుంచి ఆధునికమైన రిగ్ రాబింపు

బొంబాయి, సెప్టెంబరు 6—నార్వేనుంచి అడ్డెకు తెచ్చిన ఆధునికమైన "రిగ్"తో పెట్రోల్, సహజ వాయువుల కమిషన్ బొంబాయి హైలోని ఆరవ నంబర్ స్టేట్‌లో త్రవ్వకాలు ప్రారంభించినట్టు కమిషన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

బ్రిటన్‌నుంచి కమిషన్ అద్దెకు తెప్పించిన మరొక నౌక బొంబాయి హై చేరుచుంది. త్రవ్వకం పనులు చేయడానికి అది సిద్ధంగావుంది.

మరి 22 మంది ఆఫీసర్ల నిర్బంధ రిటైర్‌మెంట్

హైదరాబాద్, సెప్టెంబరు 6— రహదారులు, భవనాల శాఖ ఇరిగేషను శాఖలలోని అసిస్టెంట్ ఇంజనీర్లు, బి.డి ఒలలో సహా మరి 20 మంది ఆఫీసర్ల జట్టును రాష్ట్రప్రభుత్వం నిర్బంధంగా రిటైరు చేసింది.

వీరితో అసమర్థులు, అవినీతిపరులైన ఆఫీసర్ల ఏరివేత కార్యక్రమంలో ఇప్పటికి నిర్బంధంగా రిటైరు చేయబడినవారి సంఖ్య 208కి పెరిగింది.

ముఖ్యమంత్రి శ్రీ కె. వెంగళరావు ఈ విషయాన్ని నేడిక్కడ పత్రికల వారికి తెలియజేస్తూ, నిర్బంధంగా రిటైరయిన వారి స్థానాలు భర్తీచేయవలసిందిగా అదేశాలు ఇచ్చినట్టు చెప్పారు.

రంజాన్ కాలంలో ముస్లిం ఉద్యోగులకు సౌకర్యం

హైదరాబాద్, సెప్టెంబర్ 6— రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో పని చేసే ముస్లిం ఉద్యోగులు రంజాన్ సందర్భంగా ఈ నెల ఎనిమిదవ తేదీనుంచి వచ్చే నెల పదవ తేదీవరకు ప్రతిరోజూసాయంత్రం అరగంట ముందు ఆఫీసులనుంచి వెళ్ళడానికి అనుమతి మంజూరు చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

గుంటూరులో యూనివర్సిటీ ఏర్పాటు సమస్య

తిరిగి పరిశీలనకు ఢిల్లీ సమ్మతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6— గుంటూరులో పశ్వవిద్యాలయం ఏర్పాటు కై రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను తిరిగి పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం, యూనివర్సిటీ గ్రాంట్ల సంఘం అంగీకరించిన ఈ సంఘం వర్గాలద్వారా తెలియవచ్చింది.

ఈ ప్రతిపాదనను లోగడ కేంద్ర ప్రభుత్వం, యూనివర్సిటీ గ్రాంట్ల సంఘం త్రోసిపుచ్చిన విషయం వారందరికి విదితమే.

లోగడ నిర్ణయాన్ని రద్దుచేయడానికి కొన్ని సాంకేతికాంశాల అవరోధం దృష్ట్యా ఈ అంశంపై పరిశీలనకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. వి. రాజగోపాల్ అధ్యక్షతన ఒక నిపుణుల బృందాన్ని నియమించింది.

ఈ యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదనను ఈ కమిటీ పరిశీలించి తగు ప్రతిపాదనలను చేయగలదని యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ వర్గాలవారు పేర్కొన్నారు.

గుంటూరులో యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన హంగులు తగు రీతిలో లేవన్న కారణంగా ఈ ప్రతిపాదనను గ్రాంట్ల కమిషన్ నిరాకరించి, వరంగల్‌లో యూనివర్సిటీ ఏర్పాటుపసమ్మతితెలిపింది.

తెలంగాణా ప్రాంతానికి యూనివర్సిటీని మంజూరుచేసి, గుంటూరుకు నిరాకరించే పక్షంలో ప్రాంతీయ భావాలు తిరిగి తలఎత్తడానికి అవకాశంవుందన్న భావనతో వరంగల్ విషయంలో జరిగిన నిర్ణయాన్ని కూడా ఇంతవరకు అధికారికంగా ప్రకటించడం జరగలేదు. అయితే గత నెల రోజులుగా గుంటూరు యూనివర్సిటీని కూడా కేంద్రం ఆమోదించేటట్టు చేయడానికై రాష్ట్ర ప్రభుత్వం జరిపిన నిరంతర కృషి ఫలితంగా ఢిల్లీ వైఖరిలో మార్పు కలిగింది.

ప్రయాణికుల అభిప్రాయాలు

ఆగ్నేయ రైల్వేలో కార్డులద్వారా సేకరణ

కలకత్తా, సెప్టెంబరు 7—రైలు వినియోగదార్లకు మరింత ఉత్తమంగా సేవలను అందించడానికి 'ప్యాసింజర్స్ రియాక్షన్ కార్డులు' అనేపరికొత్త పథకాన్ని ఆగ్నేయ రైల్వేలో ప్రవేశపెట్టారు. ఈ కార్డులను అన్ని తరగతుల లోని రిజర్వుడ్ బోగీలలో ప్రయాణీకులకు అందజేస్తారు, పతి పుష్పత. ఆహారపదార్థముల నాణ్యత, రైల్వేసిబ్బంది సౌజన్యత, కోచీలలో పంఖాలు, దీపాలు మొదలయిన ఏర్పాట్లు నీటిసదుపాయాలకు సంబంధించిన విషయాలలో ప్రయాణీకులు తమ అభిప్రాయాలను ఈకార్డులమీద పొందుపరచ వచ్చును

కోచీ అటెండెంట్లు, టి.టి.ఇ. కండక్టర్లు ఈ కార్డులను ప్రయాణీకులకు అందచేసి వారి అభిప్రాయాలతోపాటు వీటిని తిరిగి సేకరిస్తారు. చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు కార్యాలయంలోనీటిని పరిశీలించి లోటుపాట్లు కానవస్తే వాటిని సవరిస్తారు. కార్డులమీద ప్రయాణీకుని పేరు, చిరునామా, టెలిఫోన్ నంబరు, ట్రెయిన్ నంబరు, టికెట్ వివరాలు వుంటాయి.

ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా హౌరా-బొంబాయి మెయిల్; ఎక్స్‌ప్రెస్, హౌరా-మద్రాసు మెయిల్; హౌరా-పూరీ; హౌరా-రాంచీ ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో ప్రవేశపెట్టారు.

సమాచారం

తమ రెండవ పథకంగా 'కంటెయినర్ ఇన్‌వెర్మేషన్ సర్వీసు'ను షాలిమార్-సాల్ట్‌కొటార్స్ (మద్రాసు); షాలిమార్-వాడిబందర్(బొంబాయి)మధ్యజరిగే రవాణాలో ప్రయోగాత్మకంగా వీరు ప్రవేశపెట్టారు. ఆగ్నేయ రైల్వేలో కంటెయినర్ సర్వీసు ప్రధానంగా ఈ రెండు మార్గాలలోనే జరుగుతున్నది. ఈ పథకం ప్రకారం షాలిమార్‌లో కంటెయినర్స్ బుక్‌చేస్తే వినియోగదార్లకు అవి గమ్యం చేరుకొన్నవైనాన్ని తెలియజేస్తారు. అదే విధంగా షాలిమాట వచ్చే కంటెయినర్ల విషయంలో ముందుగానే వినియోగదార్లకు తెలుపుతారు.

ప్రధానంగా వినియోగదార్ల సౌకర్యం కోసం ప్రవేశపెట్టిన ఈ పథకం వల్ల కంటెయినర్ల మూవ్‌మెంట్ బాగా అవగాహన కావడమేకాక అధిక సంఖ్యలో వినియోగదార్లు ఈవిధమైన రవాణాఅభివృద్ధికి ఆకర్షితులు కావచ్చునని వీరు విశ్వసిస్తున్నారు. ప్రస్తుతం షాలిమాట నుంచి వాడిబందర్, సాల్ట్‌కొటార్స్, బెంగుళూరు, విజయవాడ మధ్య కంటెయినర్ సర్వీసు అమల్లో వున్నది.

సమాజాన్ని తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర

ఏలూరు సభలో పరిషత్తు అధ్యక్షుడు శ్రీ బాపినీడు, కలెక్టరు శ్రీకుమారస్వామిరెడ్డి ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, సెప్టెంబరు 6 — మానవాళి విజ్ఞానపు పరిధులను విస్తృతపరచి, ఇతర గ్రహాలను కూడా వెళ్ళగలిగే ప్రతిభను మనలో చొప్పించగల శక్తిసంపన్నులు ఉపాధ్యాయులని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ జి. కుమారస్వామిరెడ్డి ప్రశంసించారు.

పబ్లిక్ ఎరీనాలో ప్రధాన స్థానాలు పొందిన స్కూళ్ళకు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా నిన్న బహుమతులను ప్రదానం చేసిన సందర్భంగా ప్రసంగిస్తూ కలెక్టరు ఈ విధంగా అన్నారు:

విద్యార్థులకు ప్రవర్తన నియమావళిని రూపొందించిన తబుకు జిల్లాపరిషత్తు హైస్కూలు హెడ్మాస్టరును కలెక్టరు ప్రశంసించారు. ఉపాధ్యాయ సంక్షేమ నిధికి ఐదువేల రూపాయల విరాణాన్నికూడా ఆయన ప్రకటించారు.

జిల్లాపరిషత్తు ఇన్‌చార్జి చైర్మన్ శ్రీ తాడేపల్లి ముసలయ్య ప్రసంగిస్తూ ప్రముఖ కాంగ్రెస్‌వేత్తలను, పరిపాలనాదక్షులను, రచయితలను రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్రను ప్రశంసించారు. ఉపాధ్యాయులకు పెన్షన్ కనీసం 100 రూపాయలు ఉండాలని ఆయన సూచించారు.

సి. ఆర్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి. వి. కృష్ణయ్య ప్రసంగిస్తూ హక్కులకై ఆందోళనలు జరిపే బదులు నిస్వార్థంగా, క్రమశిక్షణతో తమ విధులను నిర్వర్తించడం ద్వారా ఉపాధ్యాయుల సమూహంలో గుర్తింపును పొందాలని అన్నారు.

నెయింట్ థెరిసా కాలేజి ప్రిన్సిపాల్ సిస్టర్ జోసఫైన్ తమ ప్రసంగంలో సెంట్ కాథెరిన్ సమాజంపై ఉపాధ్యాయుల ప్రభావాన్ని వివరించారు.

రోబర్టక్బ్బు తరపున ఉపాధ్యాయ సంక్షేమ నిధికి క్లబ్బు కార్యదర్శి శ్రీ పి. విశ్వనాథరాజు 200 రూపాయల చెక్కును బహూకరించారు

శ్రీ బాపినీడు విజ్ఞప్తి

ఈ సభకు అధ్యక్షతవహించిన జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ అల్లూరి బాపినీడు ప్రసంగిస్తూ ఆత్మయికి ఎదిస్థితివల్ల ఏర్పడిన అవకాశాన్ని పురస్కరించుకొని, విద్యారంగం అభివృద్ధికి ఉపాధ్యాయులు ఉద్యమకులు కావాలని సలహా ఇచ్చారు. జిల్లా పరిషత్తు తరపున ఉపాధ్యాయ సంక్షేమనిధికి శ్రీ బాపినీడు బదువేల రూపాయల విరాణాన్ని ప్రకటించారు.

ప్రారంభంలో స్కూళ్ళ గెజిటెడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. కృష్ణమూర్తి ఈ సందర్భంగా హాజరై సవాలం స్వాగతం పలికారు.

శ్రీ కె. పి. జగ్గారావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

రాజధానిలో ఎక్సైజ్ అధికారుల దాడులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 7— ఎక్సైజ్‌మెంట్ శాఖ (ఎక్సైజ్) డైరెక్టర్ శ్రీ పి. వి. రంగయ్య నాయుడు ఆదేశాల ప్రకారం జంటనగరాల ఎక్సైజ్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) శాఖ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ హైదరాబాద్ నగరంలోని రూల్ పేటలో కొన్ని ప్రాంతాలు దాడిచేసి, కాపుసారా అక్రమంగా లప్పై నేటి ఉదయాన్ని చేస్తున్న 62 ఆబ్కారీ యోగాలను నమోదు చేశారు.

ఈ సందర్భంగా అయిదుగురిని అరెస్టు చేసి 69 వేల లీటర్ల సారాపాటను స్వాధీనం చేసుకొని, 18 బట్టీలను ధ్వంసంచేశారు. 300 లీటర్ల నాటుసారాను కూడా అధికారులు స్వాధీనపరుచుకొన్నారు.

ఆయా ప్రదేశాలలో కనిపించకుండా పారిపోయిన 57 మంది నిందితుల ఆచూకీ చేసి, అర్థరాత్రి చేసే కృషి జరుగుతున్నది.

రెండవ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ శ్రీ కె. గిరిరావు తన సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్-ఇన్‌స్పెక్టర్లు, మూడు దళాల అయిదవ రిజర్వు పోలీసులతో ఈ దాడిలో అధికారులకు సహాయపడినారు.

ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నగరంలోని ఏడు ప్రదేశాలపై నిన్న దాడిచేసి, అక్రమంగా నాటుసారా, కల్లు అమ్ముతున్న నేరానికి ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారు.

ప్రముఖ మరాఠీ పత్రికా రచయిత కాలధర్మం

పూనా, సెప్టెంబరు 7— ప్రముఖ పత్రికా రచయిత, ఇండియా వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య సంస్థాపకుడు శ్రీ ఏ ల కాంత్ మహాదేవ్ నిన్నామే హృద్రోగంవల్ల నిన్న రాత్రి ఇక్కడ తన గృహంలో మరణించారు. ఈయన వయస్సు 66 సంవత్సరాలు. భార్య, కుమార్తె వున్నారు.

అమల్ స్పే. అమల్ మిల్కు ధరలు తగ్గింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5— పిల్లలకు ఆహారంగావాడే అమల్ మిల్కు, అమల్ స్పెర్ల ధరలను 10శాతం తగ్గించాలని నిర్ణయించినట్టు ఆనంద్‌లోని గుజరాత్ మిల్కు మార్కెటింగ్ ఫెడరేషన్ చైర్మన్ డాక్టరు కురియన్ ప్రకటించినట్టు నేడిక్కడ తెలుపబడిన అధికార ప్రకటనద్వారా తెలుస్తున్నది.

డాక్టర్ మెహతాకు నెహ్రూ అవార్డు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7— రాజస్థాన్ విశ్వవిద్యాలయం మాజీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ మోహన్ సింగ్ మెహతా దేశంలో వయోజన విద్యావ్యాప్తికి జరుగుతున్న ఉద్యమానికి నాయకత్వం వహించి నిరూపమాన సేవలు జరిపినందుకు 1975వ సంవత్సరపు నెహ్రూ లిటరసీ అవార్డును పొందారు. ఈ బహుమతిని భారతీయ వయోజన విద్యాసంస్థ ఏర్పాటు చేసింది.

వాణిజ్యంలో దళారీలు, గుత్త వ్యాపారులకు స్వస్తి

పంపిణీ వ్యవస్థను చక్కబరచడానికై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7— వాణిజ్య రంగంలోని దళారుల సంఖ్యను పూర్తిగా తగ్గించడం, గుత్త వ్యాపారులను స్వస్తి చెప్పడం ద్వారా దేశంలో పంపిణీ పద్ధతిని ఆమూలాగ్రం చక్కబరచాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర పరిశ్రమలు, సివిల్ సప్లైస్ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. శర్మ నేడిక్కడ ప్రకటించారు.

"వాణిజ్యంలో హుందాతనం" అనే అంశంపై నేడిక్కడ ఒక చర్చా గోష్ఠిని ప్రారంభిస్తూ, దేశంలో అనుమతించిన స్వేచ్ఛను, ప్రత్యేకించి పంపిణీరంగంలో వాణిజ్యవర్గం సవ్యంగా ఉపయోగించలేదని శ్రీ ఎ.పి. శర్మ అన్నారు. ఈ గోష్ఠిని రోటరీక్లబ్ ఏర్పాటుచేసింది.

పోటీ ఏ మాత్రం ఆస్కారంలేని రక్షిత మార్కెట్లవల్ల వినియోగదారుల ప్రయోజనాలు ఎల్లప్పుడూ నిర్లక్ష్యానికి గురి అవుతూ వచ్చాయని ఆయన అన్నారు. ఏ విధమైన రక్షణలేని వినియోగదారుల ప్రయోజనాలను కాపాడడానికై వాణిజ్య రంగంలో అక్రమ పద్ధతులను తొలగించడానికి ప్రభుత్వం రంగంలో ప్రవేశించవలసి వచ్చిందని ఆయన అన్నారు.

అక్రమ నిల్వలు, కల్తీ, తూకాలలో లోపం, నకిలీ వస్తువుల తయారీ మొదలైన అక్రమ పద్ధతులన్నీ అక్రమ లాభాపేక్ష నుంచి ఉద్భవించినవేనని, సామాజిక బాధ్యతను గురించిన వ్యాపారులు వాటికి పాల్పడకూడదని ఆయన అన్నారు.

అక్రమ లాభాపేక్షను విడనాడి నిజాయితీని, న్యాయమైన లాభార్జనదృష్టిని అలవర్చుకోవడంద్వారా వ్యాపారస్తులు తమకు వచ్చిన చెడ్డపేరు తొలగించుకోవాలని ఆయన అన్నారు.

అడ్వర్టయిజ్‌మెంటు, అమ్మకం పెంచే ప్రచార కార్యకలాపాలపై దుబారాఖర్చు తగ్గించుకోవడంద్వారా ధరలను తగ్గించడానికి ఎంతైనా అవకాశం వున్నదని ఆయన అన్నారు.

శ్రీ లక్కరాజు సుబ్బారావు చిత్తరువు ఆవిష్కరణ

వాల్తేరు, సెప్టెంబరు 7— ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి మొన్న సాయంత్రం ఇక్కడ ఆంధ్ర యూనివర్సిటీలో శ్రీ లక్కరాజు సుబ్బారావు చిత్తరువును ఆవిష్కరిస్తూ అకడమిక్ సంస్థలు, విశ్వవిద్యాలయాలు వంటి విద్యాసంస్థలలో రాజకీయాల జోక్యాన్ని నిశితంగా విమర్శించారు.

నాటు యూనివర్సిటీ వ్యవహారాలలో రాజకీయ జోక్యం ఏర్పడినప్పుడు తాను ఆ జోక్యాన్ని హర్షిగా వ్యతిరేకించినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ నాటికి కూడా తాను విద్యాసంస్థల వ్యవహారాలలో రాజకీయ జోక్యాన్ని వ్యతిరేకిస్తున్నట్టు డాక్టరు గోపాలరెడ్డి చెప్పారు.

శ్రీ లక్కరాజు సుబ్బారావు ఆంధ్ర యూనివర్సిటీకి వివిధ హోదాలలో చేసిన నిస్వార్థ సేవల గురించి డాక్టరు రెడ్డి వివరించి ఆయన సేవానిరతికి నివాళులు అర్పించారు.

ఆంధ్ర యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ శ్రీ ఎం. ఆర్. అప్పారావు మాట్లాడుతూ యూనివర్సిటీలోని అసోసియేట్ లెక్చరర్లు అందరిని లెక్చరర్లుగా ప్రమోట్ చేసినట్టు ప్రకటించారు.

ఆంధ్ర యూనివర్సిటీకి శ్రీ లక్కరాజు సుబ్బారావు చేసిన సేవలను ఆయన ప్రస్తావించారు. సభలో ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు శ్రీ కందాళ వర్వేశ్వర రావు కూడా ప్రసంగించారు.

వచ్చే ఏడాదిలో ఇండియా విదేశ మారకంద్రవ్య పరిస్థితి

ప్రపంచం బ్యాంకి నిర్ణయం ఆశావహం కాకపోయినా గడ్డుగా వుండబోదని ఢిల్లీ భావన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7— వాషింగ్టన్‌లో జరిగిన అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచం బ్యాంకి సంయుక్త సమావేశం విదేశ వాణిజ్యం దెబ్బతినిపుల్లో విపరీతమైన వ్యత్యాసాలవల్ల ఇబ్బందులను లోనౌతున్న వర్ధమాన దేశాలను ఎట్టి ఉపశమింపుకలిగించలేకపోయింది. అయితే ప్రస్తుత సంవత్సరంలోనేకాక, 1976లో కూడా విదేశీ మారక ద్రవ్యంవిషయంలోక్లిష్టపరిస్థితిని అధిగమించడం సాధ్యపడగలదని ఇండియా ఆశిస్తున్నట్టు అధికవర్గాలు తెలియజేశాయి

ఇండియా కోరిన విధంగా పెట్రోల్ సౌకర్యం పథకాన్ని 1975కు మించి కొనసాగించే అవకాశం వున్నట్టు ద్రవ్యనిధి—బ్యాంకి సమావేశంలో ఎట్టి సూచన కానరాలేదు. ఇండియా పెట్రోల్ ప్రత్యేక సౌకర్యం పథకం కింద కాదాపు 290 కోట్ల రూపాయల మేరకు నిధులను సేకరించగలిగింది. అదనంగా 190 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయాన్ని పొందడానికి ఇండియాకు అవకాశాలు వున్నాయి.

వచ్చే సంవత్సరంలో పెట్రోల్ ప్రత్యేక సౌకర్య పథకాన్ని కొనసాగించే అవకాశాలు అంతగా కానరాకపోయినప్పటికీ, అంతర్జాతీయ ద్రవ్యనిధి తన బంగారం నిల్వలలో కొంత భాగాన్ని విక్రయించడం ద్వారా లభించగల నిధినుంచి వర్ధమాన దేశాలకు 300కోట్ల డాలర్ల మేరకు ఆర్థిక సహాయం ఎమకూరగలదని భావిస్తున్నారు.

ఎమర్జెన్సీకాలంలో లాలాట్లు, రిట్రెంచ్‌మెంట్లు వంటి చర్యలు తీసికొనకపోవడవి పారిశ్రామిక సంస్థల యజమానులు కర్ణాటకప్రభుత్వం ఆదేశించినట్టు తుల్జాపూర్ వార్త.

సమాచారం

తమ రెండవ పథకంగా 'కంటెయినర్ ఇన్‌వెర్మేషన్ సర్వీసు'ను షాలిమార్-సాల్ట్‌కొటార్స్ (మద్రాసు); షాలిమార్-వాడిబందర్(బొంబాయి)మధ్యజరిగే రవాణాలో ప్రయోగాత్మకంగా వీరు ప్రవేశపెట్టారు. ఆగ్నేయ రైల్వేలో కంటెయినర్ సర్వీసు ప్రధానంగా ఈ రెండు మార్గాలలోనే జరుగుతున్నది. ఈ పథకం ప్రకారం షాలిమార్‌లో కంటెయినర్స్ బుక్‌చేస్తే వినియోగదార్లకు అవి గమ్యం చేరుకొన్నవైనాన్ని తెలియజేస్తారు. అదే విధంగా షాలిమాట వచ్చే కంటెయినర్ల విషయంలో ముందుగానే వినియోగదార్లకు తెలుపుతారు.

ప్రధానంగా వినియోగదార్ల సౌకర్యం కోసం ప్రవేశపెట్టిన ఈ పథకం వల్ల కంటెయినర్ల మూవ్‌మెంట్ బాగా అవగాహన కావడమేకాక అధిక సంఖ్యలో వినియోగదార్లు ఈవిధమైన రవాణాఅభివృద్ధికి ఆకర్షితులు కావచ్చునని వీరు విశ్వసిస్తున్నారు. ప్రస్తుతం షాలిమాట నుంచి వాడిబందర్, సాల్ట్‌కొటార్స్, బెంగుళూరు, విజయవాడ మధ్య కంటెయినర్ సర్వీసు అమల్లో వున్నది.

రాష్ట్రపతి కృషి పురస్కారాలు

హైదరాబాద్, సెప్టెంబరు 7— భారత కర్షక సమాజ్ రాష్ట్రశాఖకు అధ్యక్షులుగా పనిచేసి మృతులయిన కీ॥శ॥సమందిలి సిద్ధార్థ, మాజీ శాసన సభ్యుడు శ్రీ కె. ప్రభాకర్ రెడ్డికి కొందరు రైతులు ఇటీవలసన్మానం చేశారు.

"హకా హౌస్" అవరణలో జరిగిన యీ సన్మానోత

ఎలక్ట్రానిక్స్ నమూనాల అభివృద్ధి-శిక్షణ కేంద్రం

హైదరాబాద్‌లో నెలకొల్పే విషయమై కేంద్ర ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7—నమూనాల అభివృద్ధికి శిక్షణకై కేంద్రాలను ఎలక్ట్రానిక్స్ రంగంలో హైదరాబాద్‌లోను, ప్యాకింగ్ యంత్రాలకై బెంగుళూరులోను, ప్లాస్టిక్ యంత్రాలకై పూనాలోను ఏర్పరచవలసిన కాలంలో నెలకొల్పే విషయం కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

డెన్మార్క్ సహాయంతో లోళ్ళ పరిశ్రమ, పాదరక్షల తయారీ యంత్రాల నమూనాలను అభివృద్ధిచేసే కేంద్రాన్ని మద్రాసులో ఇప్పుడు నెలకొల్పుతున్నారు.

ఇటువంటి నమూనాల అభివృద్ధి శిక్షణ కేంద్రాలు రాజకోట్, ఓఢ్లా, హౌరాలలో వున్నాయి. రాజకోట్ కేంద్రానికి అమెరికా, ఓఢ్లా కేంద్రానికి పశ్చిమజర్మనీ, హౌరా కేంద్రానికి జపాన్ సహాయం లభించింది.

ఈ మూడు కేంద్రాలు ఇంతవరకు 7700 మందికి శిక్షణ ఇచ్చాయి. 1974—75 ఓఢ్లా కేంద్రంలో టాంజానియా ప్రభుత్వం పంపించిన 25 మంది శిక్షణ పొందారు. ఈ సంవత్సరం విదేశాలకు చెందిన మరి 90 మంది శిక్షణ పొందుతారు.

ఈ కేంద్రాలను జాతీయ లఘుపరిశ్రమల కార్పొరేషన్ యాజమాన్యం నుంచి తొలగించి, స్వతంత్రాధికార ప్రతిపత్తిగల సంస్థ అధ్యక్షుడ్యాన పుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.

విశాఖపట్నం పోర్టు ట్రస్టు టెండరు నోటీసు

"R-2 ఏరియాలో వాటర్ సప్లయిక యింప్రూవుమెంట్సు" ఎనుబడు అనుభవం గల కాంట్రాక్టర్లనుంచి సీలు వేయబడిన టెండర్లు నిర్ణీత ఫారాలలో కోరబడుచున్నవి. ఈ పనికి అంచనా వేయబడిన ఖర్చు రు.28,731/— ఈ టెండర్లు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (M) విశాఖపట్నం పోర్టుట్రస్టువారిచే 24-9-75 తేదీ మధ్యాహ్నం 3-00 గంటల వరకు స్వీకరింపబడి. అదే రోజున హాజరుకాదగు టెండరుదారుల సమక్షంలో టెండరు కమిటీచే 3.05 గంటల ప్రమాణ లెడవ బడును.

2. టెండరుఫారాలు, స్పెసిఫికేషన్లు పొందడానికి ఫైనాన్షియల్ అడ్వైజర్ అండ్ చీఫ్ అక్కౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్నం పోర్టుట్రస్టు (రెవిన్యూ వర్కింగ్ సెక్షన్)కు అపీలు పనిచేసే ఏ రోజున అయినా టెండరు ఫారం సెట్టు 1 కి రు. 10/-(పది రూపాయలు మాత్రము) వంతున నగదుగా చెల్లింపవలెను. అలా ఫైనాన్షియల్ అడ్వైజర్ అండ్ చీఫ్ అక్కౌంట్స్ ఆఫీసర్‌కు చెల్లించి రీసు కొన్న నగదు రశీదు టెండరు ఫారాలు వగైరా కోరుతూ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (M) విశాఖపట్నం పోర్టు ట్రస్టుకు పెట్టుకొనే దరఖాస్తుకు జతపరచవలెను. దరఖాస్తులో (1) ఏ పనికోసం సొమ్ము డిపాజిట్ చేసినది. (2) కంట్రాక్టరు పేరు, (3) అతని చిరునామా తెలుపవలెను.

3. టెండరు ఫారాల ఖరీదు మనియార్డరుద్వారా పంపిన పక్షంలో టెండరు ఫారాలు ఏ పనికోసం కావలసినది మనీ ఆర్డరు కూపనులో స్పష్టంగా వ్రాయవలెను. వివరాలు స్పష్టంగా వ్రాయకపోతే టెండరు ఫారాలు జారీ చెయ్యబడక పోవచ్చు. దీనికి పోర్టుట్రస్టు బాధ్యత వహింపజాలదు.

4. టెండరు తెరిచేరోజున టెండరు ఫారాలు జారీ చెయ్యబడవు.

5. టెండర్లు పెట్టదలచినవారు తాము గత మూడేళ్ళలోను రు. 20,000/— లకు తక్కువ విలువకాని ఇట్టి పనులుచేసి వున్న వివరాలను తెలుపవలెను. ఈ వివరాలు టెండరు ఫారాలు కోరే దరఖాస్తులో కూడ పంపవలెను. అలా పంపనిచో టెండరు ఫారాలు జారీ చేయబడవు. సొమ్ము వాపసు యివ్వబడదు.

6. పై విషయాలు అలా వుండగా ఏ పార్టీకైనా ఏ కారణమూ తెలుపకనే టెండరు ఫారాలు జారీచెయ్యకుండావుండే అధికారం ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (M)కు కలదు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (M)

వర్గీకృత ప్రకటనలు

కావలెను

ప్రసిద్ధిచెందిన మా భవానీ కాటన్, సిల్కు కార్పెట్లు, వెలువని రంగులలో బెడ్ షీట్లకు ఆర్డర్లు పొందుటకు ఏజెంట్లు కావలెను. హోల్‌సేల్—రిటైల్ రెంటికి మంచి కమిషన్ ఇవ్వబడును. వ్రాయండి:

Prabhat Industrials,
P.B.No.15, Bhavani-638 301
Tamilnadu.

ప్రకటన

ది ఆంధ్రా సిమెంటు కంపెనీ లిమిటెడ్
గాంధీనగరం పి. ఓ.
విజయవాడ—3

పోర్టుగల్ టెయునీల కొరకు — పంచశరీర దార్ఢ్యత కలిగి ముఖ్యంగా ఏడైనా యిండస్ట్రీలో ఒకటి లేదా రెండు సంవత్సరాల అనుభవము కలిగి ఫస్టు క్లాసు L. M. E. ల నుండి ఒక వారం రోజులలోపు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఎన్నిక కాబడిన అభ్యర్థులకు శిక్షణా కాలములో స్టైపండ్ చెల్లించబడును.

యాజమాన్యాలలో కార్మికులకు ప్రాతినిధ్యం

శ్రీ టి. ఎ. పాయ్ విజ్ఞప్తి

మద్రాసు, సెప్టెంబర్ 7—కంపెనీల యాజమాన్యాలలో కార్మికులకు ప్రాతినిధ్యం ఇవ్వాలని పరిశ్రమలు, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు. దేశంలోని పరిశ్రమలలో కనీసం మూడింట ఒకవంతు పరిశ్రమలకు కార్మికులను యజమానులను చేయాలని ఆయన అన్నారు.

దక్షిణమండలం పరిశ్రమల వారి మొదటి సదస్సుకు ఆయన ప్రారంభోత్సవంచేస్తూ, పరిశ్రమలలో రెండు రకాల ప్రయోజనాలు, అనగా యజమానుల ప్రయోజనాలు, కార్మిక ప్రయోజనాలు అని రెండు వేర్వేరుగా వుండడాన్ని తొలగించవలసిన సమయం ఆసన్నమైనదని అన్నారు.

ఆత్యయిక స్థితిని పరిశ్రమ అభివృద్ధికి వినియోగించుకోవాలని ఆయన పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

లఘు పరిశ్రమలతోసహా అన్ని పరిశ్రమలను వర్గీకరించి, వాటికి సహాయ పథకాలకు ఒకే విధానం రూపొందించే నిమిత్తం వాటి సమస్యలను గుర్తించాలని శ్రీ పాయ్ అన్నారు.

విజయవాడ విద్యార్థుల సేవాతత్పరత

విజయవాడ, సెప్టెంబరు 7—స్థానిక శాతవాహన కళాశాల బి. ఎ. తరగతి విద్యార్థులు 26 మంది విజయవాడ రైల్వేస్టేషన్‌లో టికెట్ లేకుండా ప్రయాణం చేసేవారిపై దాడిచేసి పెక్కుమందిని పట్టుకున్నారు.

విశ్వనాథ్‌తో, అనుమతి లేకుండా వస్తువుల నమ్మే వ్యాపారులతో నిండివున్న రైల్వే ప్లాట్‌ఫారాలపై విద్యార్థులు చాకచక్యంగా దాడులు జరిపి, పట్టబడ్డ పెక్కుమందిని అధికారులకు అప్పగించారు.

ఈ విద్యార్థి బృందాలకు కళాశాల రాజనీతి శాస్త్ర విభాగాధిపతి శ్రీ చిలకపాటి విజయ రాఘవాచార్య నాయకత్వం వహిస్తున్నారు.

రామచంద్రరావు ట్రోఫీ ఇంటర్ అసోసియేషన్ క్రికెట్ పోటీ స్థలం

నెలూరు నుంచి తిరుపతికి మార్పు

గుంటూరు, సెప్టెంబరు 7— ఇది వరకు ప్రకటించినట్టుగా నెలూరులో కాకుండా ఈ నెల 21, 22, 23 తేదీలలో రామచంద్రరావు మెమోరియల్ ట్రోఫీకి తిరుపతిలో ఇంటర్‌అసోసియేషన్ మ్యాచ్ జరుగుతుంది.

ఈ విషయాన్ని ఆంధ్ర క్రికెట్ క్లబ్ కార్యదర్శి శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు నిన్న ఒక ప్రకటనలో పేర్కొంటూ అనివార్యమైన పరిస్థితులలో అలా మార్పు జరిగినట్టు తెలియజేశారు.

ఈ పోటీని వెంకటేశ్వరా యూనివర్సిటీ క్రికెట్ క్లబ్ నిర్వహిస్తుంది.

సూడాన్‌లో తిరుగుబాటు యత్నానికి విదేశీ ప్రోత్సాహం

కయిరో, సెప్టెంబరు 7— "కనీసం ఒక్క గ్రామాన్ని అయినా అదుపు చేసేంతటి బలమైనాలేవి" కొందరు సైనికాధికారులు జరిపిన తిరుగుబాటు యత్నాన్ని అణచివేసినట్టుగా సూడాన్ అధ్యక్షుడు నుమయిరీ మొన్న రేడియోలో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రభుత్వానికి విధేయులైన సైనికులు ఓమ్‌దుర్‌మాన్ రేడియో కేంద్రంలో ప్రవేశించి తిరుగుబాటుదారులను లోబరచుకొన్న తదుపరి ఆయన రేడియోద్వారా దేశ పరిస్థితి వివరించాడు.

తిరుగుబాటును సునాయాసంగా అణచివేసినట్టు ఆయన పేర్కొన్నారు.

ఆఫ్రికాలో రెండో పెద్ద దేశమైన సూడాన్‌లో ఆర్థిక సామాజికాభివృద్ధిని నిరోధించడానికై తమ బలవత్తరమైన ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి జరిగిన అర్థరహితమైన చర్యగా ఆయన తిరుగుబాటు యత్నాన్ని వర్ణించారు

కేవలం ఉన్నత పదవి కోసం మనసోదరులలోనే కొందరు ఇలాంటి చర్యలకు పాల్పడడం శోచనీయమని, బాధాకరమని ఆయన అన్నారు.

సూడాన్ నగరవీధులు అధ్యక్షుడు నుమయిరీకి మద్దతుగా ప్రదర్శనలు జరుపుతున్న వేలాదిమంది ప్రజలతో నిండిపోయినవని అధికార ప్రతినిధి ఎ. పి. వార్తాసంస్థకు తెలిపాడు.

తిరుగుబాటు నాయకుడు హసన్ హుస్సేన్ ఉస్మానియా కాల్పులలో మరణించాడన్న వార్తను అధికార ప్రతినిధి ధృవపరచలేదు.

ప్రభుత్వ బలాలు రేడియోస్టేషన్‌లోకి ప్రవేశించినప్పుడు ఎలుపురు తిరుగుబాటుదారులలో రెండు గంటలసేపు సాగిన పోరాటంలో ఎందరు మరణించింది తెలియడంలేదు.

రేడియో స్టేషన్‌పద్ద, సైనిక ప్రధాన కార్యాలయంపద్ద, అధ్యక్షుని నివాసంపద్ద బాగా కాల్పులు జరిగాయి.

తిరుగుబాటు యత్నం విఫలం కావడంలో గ్రామీణ ప్రాంతాలకు తప్పించుకుపోయిన తిరుగుబాటుదారులను ప్రభుత్వానికి అప్పగించవలసిందిగా అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు.

తిరుగుబాటు నాయకుడు మరణించలేదని, గాయపడ్డాడని, ప్రస్తుతం మిలటరీ ఆసుపత్రిలో ఉన్నాడని ఎ. ఎఫ్. పి. వార్తా సంస్థ తెలుపుతున్నది.

కొందరు మంత్రులను, అధికారపక్షం పొలిట్‌బ్యూరో సభ్యులను, తిరుగుబాటుదారులు 'శిక్షించారని' అధ్యక్షుడు పేర్కొన్నారు. శిక్షేమిటోఆయన తెలుపలేదు.

తిరుగుబాటు దారులకు విదేశాలనుంచి పెద్ద మొత్తం ధనం లభించినట్టు ఆయన పేర్కొన్నారు.

తిరుగుబాటు దారులలో పట్టుబడిన వారిని విచారించడానికి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు 1.01 కోట్లు మిగులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7— ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు 1974—75 సంవత్సరానికి 1.01 కోట్ల రూపాయల మిగులు ఏర్పడింది. అంతకుముందు సంవత్సరం 16 కోట్ల రూపాయల నష్టం ఏర్పడింది.

ఎయిర్‌లైన్స్ చైర్మన్ ఎయిర్ చీఫ్ మార్షల్ పి. సి. లాల్ పత్రికలవారితో మాట్లాడుతూ, వివిధ రంగాలలో పొదుపు, ఆర్థిక చర్యలవల్ల ఈ మిగులు సాధ్యమైనదన్నారు.

లాభాలు రాని రూట్లను మూసివేయడం ద్వారా, వైకౌంట్, డకోటా విమానాలను రద్దుచేయడంద్వారా ఎయిర్‌లైన్స్ 5 కోట్ల రూపాయలు ఆదా చేసింది.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఆర్డర్ ఇచ్చిన మూడు ఎయిర్‌బస్‌లలో మొదటిది అక్టోబరు మొదటివారంలో రాగలదని శ్రీ లాల్ చెప్పారు.

10 లక్షలలోపు పెట్టుబడిగల పరిశ్రమలకు అడ్వాన్సులు

రిజర్వుబ్యాంకి ప్రకటన

బొంబాయి, సెప్టెంబరు 7— పది లక్షల రూపాయలలోపు పెట్టుబడి కలిగిన అన్ని పారిశ్రామిక సంస్థలు, లఘు పరిశ్రమల పరపతి హామీ పథకం క్రింద సెప్టెంబరు 10 వ తేదీనుంచి అడ్వాన్సులు తీసుకొనుటకు అర్హత వుందని రిజర్వుబ్యాంకు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఇప్పటి వరకు పరిశ్రమలో, యంత్రాలలో 7.5 లక్షల రూపాయల పెట్టుబడి కలిగిన వాటికే అడ్వాన్సులు తీసుకోడానికి అర్హత కలిగి వున్నాయి

నేపాల్‌లో టీచర్లకు శిక్షలు, బహుమతులు

ఖట్మండూ, సెప్టెంబర్ 7— నేపాల్ ప్రభుత్వం విద్యారంగం ప్రజాకళోద్యమం ప్రభుత్వ చర్యలతో 39 మంది ఉపాధ్యాయులను శిక్షించింది. మరి 43 మందికి బహుమతులు ఇవ్వడానికి నిర్ణయించింది.

దేశంలోని ఆహారంలో నాల్గవవంతు కల్తీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7— భారతీయులు గత పదమూడు సంవత్సరాలుగా నాలుగింట ఒకవంతు కల్తీ చేసిన ఆహార పదార్థాలను తింటున్నారని లక్నోలోని జాతీయ సాంకేతిక పరిశోధన కేంద్రం తెలియజేసింది.

పదమూడు సంవత్సరాల కాలంలో ఆహార పదార్థాలవిషయంపై దేశంలో లభ్యమయ్యే సమాచారాన్ని ఆ కేంద్రం ఇప్పుడు సంగ్రహపరచింది.

సర్వే ఫలితాలను "ది సెంటర్" అన్న సైన్స్ రిపోర్టర్‌లో ప్రచురించారు. శాస్త్రవేత్తలు ఎల్. ఎన్. అగర్వాల్. ఎం. జడ్. హసన్, టి. సి. సేత్ అవ్వాసంలో ఈపదమూడు సంవత్సరాలలో 4.09 200 నమూనాలను పరీక్షచేయగా, 1.03.044 నమూనాలు కల్తీ చేసినట్టు కనుగొన్నామని తెలియజేశారు.

ఇంజనీరింగ్ సామగ్రి ఎగుమతుల పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7— భారతదేశం 1974 ఏప్రిల్—జూన్ నెలలలో 40 కోట్ల 95 వేల రూపాయలు విలువ చేసే ఇంజనీరింగ్ యంత్రసామగ్రిని ఎగుమతిచేయగా, ఈ సంవత్సరం అదే వ్యవధిలో 83 కోట్ల 20 లక్షల రూపాయల మేరకు సాధ్యమైంది. దీనినిబట్టి ఎగుమతి 103 శాతం పెరిగినట్టు విదితమవుతున్నది.

1974-75 లో ఎగుమతులు 353 కోట్లు వుంది. 1973-74 లో 210 కోట్ల 29 లక్షలవుంది.

విద్యుత్ సప్లయిలో కోత, కొన్నిరకాల ముడిసరకుల కొరత, నౌకారవాణాలో ఇబ్బందులులాంటి ప్రతిబంధకాలు వున్నా కూడా ఎగుమతులలో ఈ గణనీయమైన పెరుగుదల సాధ్యమైనట్టు అధికార ప్రకటనవల్ల తెలుస్తున్నది.

విదేశాలలో సివిల్ ఇంజనీరింగ్ పనులను చేపట్టడానికి వచ్చిన కాంట్రాక్టుల విలువ కూడా క్రమంగా పెరుగుతున్నది.

1975 జులై ఆఖరుకు అలాంటి కాంట్రాక్టుల విలువ 117 కోట్లవరకు వుంది.

కొత్త పద్ధతిలో నడిచే మొదటి విద్యుత్ రైలు ఇంజను

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7— ఇండియాలో నిర్మించిన కొత్తరకం రైలు ఇంజన్ పరీక్షలన్నీ జయప్రదంగా పూర్తి అయ్యాయని ప్రకటితమయింది. ఈ ఇంజనుకు రెండు మార్గాలలో విద్యుచ్ఛక్తి సప్లయి అవుతుంది.

లక్నోలోని రైల్వేడిజైన్స్ స్టాండర్డ్సు సంస్థలో 1970 లో దీని నమూనాను తయారుచేశారు. ప్రయోగంగా ఈ రగం మొదటి రైలు ఇంజనును కలకత్తాలోని చిత్తరంజన్ లోకోమోటివ్ కర్మాగారంలో నిర్మించారు.

దెరెట్టు కరెంట్ (డిసి) సరఫరా ఎద్దతిలో లేదా ప్రత్యామ్నాయ కరెంటు సరఫరా పద్ధతిలో ఈ ఇంజను నడుస్తుంది. కాబట్టి మార్గం మధ్యలో ఆగకుండా నేరుగా నడుస్తుంది. మార్గం మధ్యలో యింజను మార్చవలసిన అవసరం వుండదు.

ఈ కొత్తరకం 53 ఇంజనులను నిర్మించి, పశ్చిమ రైల్వేకు సప్లయి చేయాలనుకొంటున్నారు. విద్యుదీకరణ జరిగిన రైలుమార్గాలన్నింటిలోను మధ్య ఆగకుండా రైళ్ళు నడవడానికి ఈ ఇంజనులు ఉపయోగపడతాయి. బొంబాయి నుంచి విద్యుదీకరణ జరిగిన ఏ రైలు మార్గంలోనయినా ఈరకం ఇంజన్లు మధ్య ఆగకుండా పయనిస్తాయి.

ఇండియా—ఆఫ్ఘనిస్తాన్ కొత్త వాణిజ్య ఒప్పందం

ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7— ఉభయ దేశాల వాణిజ్య సంస్థల మధ్య చెల్లింపులు క్రమబద్ధం చేయడానికి బ్యాంకింగ్ ఏర్పాట్లతో సహా వాణిజ్యం, చెల్లింపులపై ఇండియా, ఆఫ్ఘనిస్తాన్‌లు మొన్న ఒక కొత్త ఒప్పందంపై సంతకాలు చేశాయి.

ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం తరఫున విదేశ వాణిజ్య మంత్రిత్వ శాఖ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ సలేమ్, భారత ప్రభుత్వం తరఫున వాణిజ్య మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. ఎన్. వర్మ సంతకాలు చేశారు.

ఆగస్టు 26 నుంచి ఉభయదేశాల ప్రతినిధి వర్గాల మధ్య ఎలుసార్లు చర్చలు జరిగిన అనంతరం ఈ ఒప్పందం కుదిరింది. ఉభయ దేశాల మధ్య లోగడ చేసుకున్న వాణిజ్య ఒప్పందం గడువు గత ఫిబ్రవరి 28 వ తేదీతో పూర్తిఅయ్యింది. కాని, ఆ గడువును ఆరు నెలలు పొడిగించారు.

గ్రామీణ మహిళల చైతన్యానికి కృషి

కర్నూలులో మహిళామండలి ప్రారంభిస్తూ మంత్రి మునిస్వామి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, సెప్టెంబరు 7— మహిళలు భయ సంకోచాలు లేకుండా తమ సోదరీమణులకు బహిరంగంగా సేవ చేయడానికి ముందుకురావాలని. దాని వల్ల మహిళలలో చైతన్యం రావడానికి వీలుకలుగుతుందని రాష్ట్ర పశ్చు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దామోదరం మునుస్వామి నిన్న ఇక్కడ బంగారుపేటలోమారుతీ మహిళామండలికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

యువతులు అప్రమత్తతతో వుండే ప్రజలనుంచి వచ్చే విమర్శల గురించి భయపడవలసిన అగత్యం లేదని ఆయన తెలియచేశారు.

గ్రామీణ ప్రాంతాలలోని మహిళల అభ్యున్నతికై కృషిచేయాలని మహిళా సంస్థలకు ఆయన సలహా ఇచ్చారు. గ్రామాలలోనే మహిళలు అధిక సంఖ్యలో వుంటున్న విషయంగమనించాలని మంత్రి చెప్పారు.

పిల్లలలో క్రమశిక్షణ పెంపొందించడంలో శ్రద్ధ తీసుకోవలసిందని ఆయన మహిళలకు విజ్ఞప్తిచేశారు. దేశం ప్రగతి పథాన పురోగమించడానికి ప్రజలలో క్రమశిక్షణ వుండడం అవసరమని మంత్రి శ్రీ మునుస్వామి అన్నారు.

సహకార సంస్థలు నెలకొల్పి జీవితావసర వస్తువుల ఎంపిటీ బాధ్యతను స్వీకరించాలని మహిళలను కోరారు. మహిళలలో అక్షరాస్యుల సంఖ్య పెరిగేందుకు కృషిచేయాలని ఆయన సూచించారు. మహిళలు విద్యావికులు అయితేనే దేశం అభివృద్ధి చెందగలదని ఆయన చెప్పారు.

పథకు కెనరా బ్యాంకి మేనేజర్ శ్రీ బందుషా అధ్యక్షత వహిస్తూ ఉపాధి సహాయం పొందడానికి అర్హులైనవారికి జాతీయమైన బ్యాంకులు తప్పక రోడ్డవలసినవని అన్నారు. అనుమానాస్పదమైన కేసులలో మాత్రమే కొన్ని హామీలు ఇవ్వాలని పట్టుపడుతున్నట్టు ఆయన చెప్పారు.

కర్నూలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య మాట్లాడుతూ. కొత్తగా ఏర్పాటైన ఈ మహిళా సంస్థ లక్ష్యాలు ఆశయాలగురించి వివరించాడు. పట్టణ మాజీ మునిసిపల్ చైర్మన్ శ్రీ కె. నాగిరెడ్డి కూడా ప్రసంగించారు

మహిళా సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జె. వరలక్ష్మి దీనిలో ముఖ్య అతిథిగా పాల్గొంటూ, మహిళా సంక్షేమ శాఖ ఎదుర్కొంటున్న ఆర్థికఇబ్బందులు, సమస్యల గురించి ప్రస్తావించారు.

మహిళల ఆర్థిక కార్పొరేషన్ ద్వారా ఈ ఇబ్బందులను తొలగించేందుకు కొంత ప్రయత్నం జరుగుతుందని ఆమె చెప్పారు.

తొలుత మారుతీ మహిళామండలి అధ్యక్షురాలు పి. రామానుజమ్మ సభికులకు స్వాగతం చెప్పారు.

తరువాత ఆమె వందనసమర్పణ చేశారు.

18 మంది అజ్ఞాత నాగాల లొంగుబాటు

కోహిమా, సెప్టెంబరు 7— చెకోసాంగ్ ప్రాంతంలోని సర్కాటమివద్ద 18 మంది అజ్ఞాత నాగాలు నాగాలాండ్ కమిషనర్ శ్రీ ఎస్. సి. దేవ్‌కు స్వాధీనమైనట్టు అధికార హర్తలనుబట్టి తెలుస్తున్నది.

ఒక స్టెన్‌గన్, రెండు రైఫిళ్ళు, 112 డాలు తుపాకి గుళ్ళు కూడా వీరు స్వాధీనంచేశారు.

కరీంనగర్ జిల్లా గ్రామంలో దొంగతనం

హైదరాబాద్, సెప్టెంబరు 7— గత సోమవారం రాత్రి 15 మంది దుండగులు కరీంనగర్ జిల్లా గంధీరథమిపేటలోని శ్రీ గన్నే రాజయ్య ఇంటి తలుపులు పగులగొట్టి లోనప్రవేశించి, బంగారం, వెండి ఆభరణాలు ఎత్తుకుపోయినట్టు మొన్న పోలీసులకుఅందిన రిపోర్టునుబట్టి తెలుస్తున్నది.

గుంటూరు మార్కెటింగ్ యార్డు విస్తరణ పథకం ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 7— 23.69 ఎకరాల భూమిలో 90 లక్షల రూపాయల ఖర్చులో గుంటూరు మార్కెట్ యార్డు విస్తరణ పని ప్రారంభమయింది. ఇప్పటి మార్కెట్ యార్డు ప్రక్కనవున్న భాగస్థులాన్ని ఇందుకు 2.5 లక్షల రూపాయల ఖర్చులో సేకరించడం జరిగిందని గుంటూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శ్రీ సక్కుత్రి రామయ్య చెప్పారు.

ఒక గిడ్డంగి, తూకాలషెడ్డు, రైతుల విశ్రాంతి గృహం, చిన్నచిన్న రోడ్లు ఇప్పటికే ఈ యార్డులో 12 లక్షల రూపాయల ఖర్చులో నిర్మించారు.

రైతుల విశ్రాంతి గృహాన్ని మూడు గదులు, సమావేశాలు జరుపడానికి ఒక హాలుగా విభజించారు. ఇంకా మూడు గిడ్డంగులు. ఒక తూకాలషెడ్డు, ఒక ఓపెన్ ప్లాట్‌ఫారమ్ తదుపరి నిర్మిస్తారు. ఈ విస్తరణ కార్యక్రమానికి అయ్యే ఖర్చు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ తన నిధులనుంచి భరిస్తుంది.

ఈ మార్కెటింగ్ కమిటీ కిందటి సంవత్సరం ఆదాయం సుమారు 17 లక్షల రూపాయలు,అంతకు ముందు సంవత్సరం 8.5 లక్షలు ఈ సంవత్సరం సుమారు 20 లక్షల రూపాయల ఆదాయం వస్తుందని అనుకొంటున్నారు.

ఈ మార్కెటింగ్ కమిటీ అధీన ప్రాంతంలో సుమారు 12 కోట్లరూపాయలు విలువచేసే 13.008 మెట్రిక్ టన్నుల బరువు లావాదేవీలు 1975 ఏప్రిల్ మొదటి తేదీనుంచి జులై వరకు జరిగాయి వీటిలో అధికభాగంమిరపకాయల క్రయవిక్రయాల లావాదేవీలు. ఈ మార్కెట్ అధీన ప్రాంతంలో జరిగే ప్రతి లావాదేవీ కిమ్మతులో అరశాతం మార్కెటింగ్ కమిటీకి జమకడతారు.

గుంటూరు మార్కెటింగ్ సొసైటీ అధీన ప్రాంతాలయిన గుంటూరు, సత్తెనపల్లి తాలూకాలలో ప్రతి క్రయ విక్రయ లావాదేవీలు కూడా ప్రారంభించాలనే ప్రతిపాదన వుంది

ఈ మార్కెట్ యార్డులో ప్రధాన సమస్య నీటికొరత. నీటి సరఫరా సౌకర్యంకోసం గుంటూరు పురపాలకసంఘానికి 25,000 రూపాయలు చెల్లించారు. కాని ప్రయోజనం శూన్యం. ఈ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శ్రీ సక్కుత్రి రామయ్య. కార్యదర్శి శ్రీ ఏ. వీరయ్య పురపాలక సంఘం శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడును ఇటీవల కలుసుకొని పరిస్థితిని ఆయనకు వివరించారు. మార్కెటింగ్‌యార్డు చేరువలోని భూమిలో నీరు లభించే అవకాశం ఉన్నదేమో పరీక్షించడానికి భూగర్భ శాస్త్రవేత్తలను పంపిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. యార్డుకు నీరు లీసుకు రావడానికి ఒక లారీని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఏర్పాటు చేసింది.

మహిళలు నిర్వహించే పోస్టాఫీస్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 7— అందరూ మహిళలే పనిచేసే పోస్టాఫీసును ఆంధ్ర మహిళాసభ కాంపస్‌లో రేపు ఉదయం పదకొండింటికి డాక్టరు సి. డి. దేశ్‌ముఖ్ ప్రారంభోత్సవం చేస్తారు.

ఇది సమగ్రమయిన పోస్టాఫీసుగా పని చేస్తుంది. కాంపస్ ప్రాంతంలోని నివాసులందరికి ఈ పోస్టాఫీసు ఉపయోగపడుతుంది ఆ ప్రాంతంలోని సంస్థలకు, నివాసులందరికి లేఖల బట్వాడా వంటి సౌకర్యాలన్నీ యిందులో వుంటాయి.

దీని పిన్‌కోడ్ నంబరు 500060, క్విక్ మెయిల్ సర్వీస్"సౌకర్యాలు కూడా యీ పోస్టాఫీసులో వుంటుంది.

ఈ ఆంధ్ర మహిళా సభ పోస్టాఫీసు కోసం మహిళా సభ నిర్మించనున్న శాశ్వత భవనానికి రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ భార్య, మహిళా ఇందాద్ కమిటీ అధ్యక్షురాలు బేగమ్ అబిదా అహమ్మద్ శంకుస్థాపన చేస్తారు.

పోస్టు మాస్టరు జనరల్ శ్రీ ఎస్. రాఘవాచారి సభకు అధ్యక్షత వహిస్తారు.

"పంచకన్యతరంగిణి" సంస్కృతనృత్యనాటకం విడుదల

బెంగుళూరు, సెప్టెంబరు 7— బుద్ధుని నాటి అయిదుగురు కన్యల కథ ఇతివృత్తంగా గల సంస్కృత నృత్య నాటకం"పంచకన్యతరంగిణి"ని కర్ణాటక విద్యాశాఖమంత్రి శ్రీ ఎమ్. పల్లికాయన స్వామి మొన్న యిక్కడ విడుదలచేశారు. తమిళనాడులోని తిరునల్వేలినివాసి కెనడాలోని కార్లిటన్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రవిభాగం ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న శ్రీ వి. సుబ్రహ్మణ్యం ఈ నాటకం వ్రాశారు.

హరికథా కాలక్షేపం

హైదరాబాద్, సెప్టెంబరు 7— నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో బుధవారం దాంత విజయలక్ష్మి 'శ్రీరామ కళ్యాణం' హరికథ కాలక్షేపం మొన్న రాత్రి శ్రీ వెంకటేశ్వర ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగింది. శ్రీ బాబు, వి ఆంజనేయులు హార్మోనియంలో కొప్పారపు సువంగంలో సహకరించారు.

గుంటూరులో మిర్చి ధర పెరుగుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబర్ 7— గుంటూరులో ఈ వారం ఒక క్వింటాల్ మిరప కాయల ధర 1370 రూపాయలుగా వున్నది. మిరపకాయల ధర చిన్న చిన్న మార్పులతో ఇక్కడ పెరుగుతూనే వున్నదన్న సంగతి గమనార్హం. ఎందుచేత నంటె ఇండియాలో పాటూ తర్వాత గుంటూరు మిరపకాయలకు పెద్ద మార్కెట్టు.

ఈ సంవత్సరం ఈ జిల్లాలోమొత్తం సుమారు 20 కోట్ల రూపాయల విలువగల మిరపకాయలు పండాయని అంచనా.

ఈ పంట కాలంలో మిరపకాయలు సరిగ్గా పండకపోవడమే ఈ అధిక ధరకు కారణం అని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శ్రీ సక్కుత్రి రామయ్య ప్రత్యేక ఇంటర్వ్యూలో "ఆంధ్రజ్యోతి" ప్రతినిధికి చెప్పారు. మిరపకాయలకు బదులు రైతులు పత్తి పండిస్తున్నారని ఆయన అన్నారు. ఇంతేకాదు మామూలుగా మిరపకాయలు దాగా పండే తమిళనాడులోని రామ్‌నాడ్ జిల్లాలో కూడా ఈ సంవత్సరం మిరప పంట పోయిందని ఆయన అన్నారు.

ఈ పంట కాలంలో ఒక క్వింటాల్ మిరపకాయల ధర ప్రారంభంలో 600 రూపాయలు కొంతకాలం వున్నది. ఇప్పుడు 1400 రూపాయల దాకా పెరిగింది.

వ్యవసాయం ఖర్చులు పెరుగుతున్న దృష్ట్యా వచ్చే పంటకాలం నాటికి ఇప్పటికంటె ఎక్కువ భూములలో మిరప లోటులవేసే అవకాశం కలదని. భూముల ధరలు తగ్గే అవకాశం కూడా వున్నదని శ్రీ రామయ్య చెప్పారు.

ఆంధ

కరీంనగర్ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ పథకాలు

షట్పూత్రపథకం క్రింద 262 లక్షలమంజూరు

కరీంనగర్, సెప్టెంబర్ 7 — కరీంనగరు జిల్లాలో క్రొత్తగా చిన్న నీటి పనుల అభివృద్ధికి 262 లక్షల మేరకు పథకాలు మంజూరు చేశారు. ఈ మొత్తంలో 62 నేద్యపు నీటి పథకాలను చేపట్టి మొత్తం 22346 ఎకరాలు అదనంగా నేద్యంలోకి తెస్తారు. ఈ మొత్తం డబ్బు జిల్లాకు అయ సూత్రాల పథకం క్రింద మంజూరు చేస్తారు.

అప్పుడే దీనితో మూడు చిన్న నీటి పారుదల పనులు పూర్తిచేసి అదనంగా 2059 ఎకరాలకు నేద్యపునీరు లభింపచేస్తారు. ఇదికాక 140 ఎకరాలలో ఆయకట్టుకు స్టెబిలైజ్ చేయగలిగారు. 490 ఎకరాలకు అదనంగా నేద్యపునీటిసౌకర్యం లభించేలా మరో రెండు పథకాలు పూర్తి కావస్తున్నవి. మొత్తం విడుదల చేసిన డబ్బును పూర్తిగా వినియోగించడానికి పనులను శీఘ్రంగా పూర్తిచేయడానికి చర్యలు గైకొంటున్నారు.

ఇదికాక, ప్రణాళిక పథకాలక్రింద ఈ సంవత్సరం నేద్యపు నీటి పనులకు 250 వేలు విడుదల చేశారు. జిల్లాలో ప్రస్తుతమున్న చిన్న, మధ్యతరహా నీటి పారుదల పనుల నిర్వహణకై 11.05 లక్షలు విడుదల చేశారు. ఈ డబ్బును ఈ ఆర్థిక సంవత్సరంలో వినియోగిస్తారు.

గిరిజన బాలుర విద్యా పథకం

ఎల్లెందు సమితిలోని గాంధీనగర్ లో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, సెప్టెంబరు 7 — గిరిజన బాలుర విద్యా పథకానికి కేటాయించిన తొమ్మిది లక్షల రూపాయలను ఖర్చు చేయవలసిందిగా ఖమ్మం జిల్లా కలెక్టర్‌ను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి కోరారు.

ఎల్లెందు సమితిలోని గాంధీనగర్‌లో 20 వేల రూపాయల ఖర్చులో నిర్మించనున్న గిరిజన ప్రాథమిక పాఠశాల భవనానికి శంకుస్థాపనచేస్తూ ఉన్నత విద్యకు 200 మంది గిరిజన విద్యార్థులను ఎన్నిక చేయడం జరిగిందని, వీరి చదువుకు కాగల ఖర్చును ప్రభుత్వమే భరించగలదని మంత్రి వెల్లడించారు. ఈ ఏడాది మరి 270 మంది విద్యార్థులను ఎన్నిక చేయనున్నట్టు కూడా అయిన వివరించారు.

250 మంది విద్యార్థులతో స్కూలును శక్తిగా నిర్వహిస్తున్నందుకు గ్రామస్థులను, ఉపాధ్యాయులను మంత్రి అభినందించారు.

పథకం అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ శ్రీ పి. డి. ఆర్. కె. ప్రసాద్ మాట్లాడుతూ ఈ భవనం నిర్మాణానికి గ్రామస్థులు పదివేల రూపాయలు విరాళంగా ఇచ్చారని, మిగతా 10 వేలు గిరిజన సంక్షేమ నిధులనుంచి కేటాయించమని వెల్లడించారు.

ఈ సభలో జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి, శాసనమండలి సభ్యుడు శ్రీ కె. వెంకటేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

అసిస్టెంట్ కలెక్టర్ వందన సమర్పణ చేశారు.

షెడ్యూల్డ్ కులాల బాలుర హాస్టల్‌కు ప్రారంభోత్సవం

ఆ తర్వాత మంత్రి ఎల్లెందులో అయిదు వేల రూపాయల ఖర్చులో నిర్మించిన షెడ్యూల్డు కులాల బాలుర హాస్టల్‌కు ప్రారంభోత్సవం చేశారు. ఈ ఉత్సవానికి శ్రీయుతులు ఎం. ఎస్. సి. ఎస్ వెంకటేశం, డి. బి. దానం, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. ఎస్. రెడ్డి, జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ యు. సత్యం, ఎల్. ఎల్. ఎ. చైర్మన్ ఖాదర్ అలీ ప్రభృతులు హాజరైనారు.

అద్దంకిలో స్టేట్ బ్యాంకిశాఖ ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, సెప్టెంబరు 7— ప్రకాశం జిల్లా అద్దంకిలో స్టేట్‌బ్యాంకి ఆఫ్ ఇండియా వారు వ్యవసాయాభివృద్ధికి నూతనంగా అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు బ్యాంకి బ్రాంచిని మొన్న తెరిచారు.

ప్రకాశం జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి ప్రత్యేకంగా బ్యాంకిని ఏర్పరచడం ఇదే ప్రథమం.

బ్యాంకికి జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ పోతుల చెంచయ్య ప్రారంభోత్సవం చేశారు.

పథకు ఒంగోలు బ్రాంచిమేనేజరు శ్రీ పి. రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఏరియా సూపరింటెండెంట్ శ్రీ వి. వి. భూషణ మాట్లాడారు.

తొలుత, అద్దంకి బ్రాంచి మేనేజరు శ్రీ ఎం. వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు. చివరలో శ్రీ డి. శ్రీరాములు వందన సమర్పణ చేశారు.

కొట్లాట

ఒంగోలు, సెప్టెంబరు 7— ప్రకాశం జిల్లా అద్దంకి తాలూకా బెటమంజులూరులో ప్రభుత్వ బంజరుభూముల ప్వాధీ నభలో ఇటీవల జరిగిన తగాదాలలో ఇరువురికి బలమైన కత్తిగాయాలు. మరొకరికి గొడ్డలి దెబ్బలు తగిలాయి.

అద్దంకి పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

తాడేపల్లిగూడెంలో సాహిత్య సభ

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 7— డి. ఆర్. గోయెంకా మహిళా కళాశాల తెలుగు లెక్చరర్ కుమారి ఎం. జ్యోతికుమారి ఇటీవల ఇక్కడ సాంఘిక సంస్కరణలు—సాహిత్యంపై ప్రభావం గురించి ప్రసంగించారు.

సభకు డాక్టర్ టి. రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు. స్థానిక తెలుగు సాహితీ సమాఖ్య కుమారి జ్యోతికుమారిని, "సౌందర నందనం"పై ప్రసంగించిన శ్రీ జంధ్యాల వెంకటేశ్వరరావును నూతన వస్త్రాలతో సత్కరించారు.

ఈ సభలో శ్రీఎస్. వి.ఎస్. రామారావు ప్రభృతులు కూడా ప్రసంగించారు.

పట్టపుపాలెంలో ఏకోపాధ్యాయ పాఠశాల

ఒంగోలు, సెప్టెంబరు 7— ఇటీవల చెనుకబడిన మత్స్యకారుల గ్రామం పట్టపుపాలెంలో ప్రకాశం జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ పి. చెంచయ్య ఏకోపాధ్యాయ పాఠశాలను ప్రారంభోత్సవం చేశారు.

సభకు ఒంగోలు సమితి ప్రెసిడెంటు శ్రీ కె. రామలింగారెడ్డి అధ్యక్షత వహించారు.

బి. డి. ఓ. శ్రీ కె. శ్రీనివాసరావు ప్రభృతులు కూడా సభలో ప్రసంగించారు.

వినుకొండ సమితిలో కొత్తపంచాయతీ ఏర్పాటు

వినుకొండ, సెప్టెంబరు 7— గుంటూరు జిల్లా వినుకొండ తాలూకా చినకంచెర్ల గ్రామాన్ని పిచ్చికల పాలెం పంచాయితీనుంచి ఇటీవల విడగొట్టి నూతన పంచాయితీగా ఏర్పాటు చేసి కార్యాలయానికి సమితి అధ్యక్షులు శ్రీ భవనం పుల్లారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు వినుకొండ కాంగ్రెస్ కార్యకర్త శ్రీ అనుముల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సర్వశ్రీ ఛామా బోయ్య, బి. గోవిందరాజులు, వై. ఎస్. ఆర్. ఆంజనేయులు ఉపన్యసించారు. శ్రీ డి సుబ్బారావు వందన సమర్పణలో సభ ముగిసినది.

తాడేపల్లిగూడెం సినీ థియేటర్‌లో పసిపాపలకు ఉయ్యాలలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 7— సినిమాలు చూడడానికి ఇక్కడి తన సినీ థియేటర్ రేలంగి చిత్ర కళామందిర్‌కు వసిపాపలతోకలిసి వచ్చే తల్లులకు వెసులుబాటు కల్పించడానికై థియేటర్‌లో ఉయ్యాలలు అమర్చాలన్న సంకల్పం పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్యకలిగి వాటిని దానిలో ఏర్పాటు చేశారు.

విద్యారంగంలో నానాటికి క్షీణిస్తున్న ప్రమాణాలు

మంత్రి ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, సెప్టెంబరు 7— కొలది సంవత్సరాలుగా విద్యారంగంలో ప్రమాణాలు క్షీణించడంపట్ల విద్యా మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ఆందోళన వెలిబుచ్చారు.

విద్యాబోధనలో నూతనసాంకేతికాన్ని సృష్టించడానికి ఎస్. సి. ఇ. ఆర్. టి. రాష్ట్ర స్థాయిలో చేపట్టిన విద్యా కార్యక్రమంలోభాగంగా స్థానిక బేసిక్ ట్రైనింగ్ స్కూల్‌లో మూడు రోజులపాటు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి గోష్ఠి మంగింపు సమావేశంలో ప్రసంగిస్తూ, నేటి సమాజం అవినీతి, అలక్ష్యం అలసత్వం, స్వలాభాలకు అలవాలమయినందువల్లనే అత్యాయిక పరిస్థితి ప్రకటించడం జరిగిందని మంత్రి అన్నారు.

డిటెన్షన్ పద్ధతి రద్దుచేయడంవల్ల విద్యార్థులలో క్రమశిక్షణ కొరవడిందని ఉపాధ్యాయులు ప్రచారంచేయడం తప్పు అని, వార్షిక పరీక్షలప్రాతిపదికగా విద్యార్థి తెలివిని అంచనావేయరాదని. విద్యార్థుల తెలివితేటలను క్రమపద్ధతిలో వరుసగా మార్చు తేవాలని శ్రీ కృష్ణారావు అభిప్రాయపడ్డారు.

ప్రతి ప్రధానోపాధ్యాయుడు యూనిట్ ప్లాన్, లెసన్ ప్లాన్, అన్యువల్‌ప్లాన్ ఏ విధమయిన పద్ధతిలో రూపొందించిన విద్యార్థికి సులభంగా లక్ష్యంఅవుతుందో తర్చించి వాటి ఫలితాలను మిగతా ఉపాధ్యాయులకు వివరించాలని పరంగట్ల జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జనార్దన రెడ్డివర్కాణించారు. ప్రజాస్వామ్యవ్యవస్థ సాఫీగా నడవడానికి విద్య ప్రధానమని, చదువుకోడానికి ప్రతి వ్యక్తికి సమ అవకాశాలు కల్పించబడాలని. విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందించేయడానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని. విద్యార్థులు సహజంగా ఉపాధ్యాయులను ఆదర్శంగా లీసుకుంటారని. అందువల్ల ఉపాధ్యాయులు నీతి, నిజాయితీగా వ్యవహరించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి. డైరెక్టర్ శ్రీ గోపినాథరావు అన్నారు. తొలుత వరంగల్లు జిల్లా విద్యా శాఖాధికారి మినాబుద్దీన్‌షా అహ్మద్ అతిథులకు స్వాగతం పలికారు.

జనగాం జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ అదిరెడ్డి వందనసమర్పణం చేశారు.

సంఘ సేవకులకు ప్రభుత్వం ప్రోత్సాహం

రేబాల శిబిరం ముగింపు సభలో శ్రీ వెన్నెలకంటి సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, సెప్టెంబరు 7— సంఘ సేవ రాజకీయ, స్వార్థ ప్రయోజనాలకు అతీతంగా వుండాలని ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు, సంఘసేవకుడు అయిన శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య ఉద్ఘాటించారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ అధ్యక్షుడు నెల్లూరు శ్రీ సర్వోదయ కాలేజీ విద్యార్థులు ఇచ్చిరెడ్డిపాలెం సమితిలోని రేబాలలో నిర్వహించిన విద్యార్థి శిబిరం ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ నిజమైన సంఘ సేవకునికి ప్రభుత్వం నుంచి తగు ప్రోత్సాహం లభించాలని అన్నారు.

గ్రామీణ ప్రజల శ్రేయస్సుకు కృషి చేయడానికి విద్యార్థులు ప్రతి ఆదివారం గ్రామాలు పండర్శించాలని శ్రీ వెన్నెలకంటి ఉద్బోధించారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న స్కాలర్‌షిప్‌లు, బహుమతులు వినియోగించుకొనడానికి విద్యార్థులు ముందుకురావాలని కోరారు.

సభా ప్రారంభంలో ఈ శిబిరాన్ని నిర్వహించిన శ్రీ జి. నరసింహం అతిథులకు స్వాగతంచెప్పి, ఈ శిబిరం కార్యకలాపాలను వివరించారు. ఈ శిబిరం కాలంలో మరికి, జబ్బుల గురించి ప్రజలకు వివరించారని, శ్రమదానంలో తూర్పు హరిజనవాడలో కచ్చారోడ్డు నిర్మించారని అన్నారు.

ప్రిన్సిపాల్ శ్రీ వి. మాధవరావు మాట్లాడుతూ విద్యార్థులు, విద్యను ముగించుకొనడానికిముందు ఎన్. సి. సి., ఎన్.ఎస్ ఎస్. న్యాయ విద్యలలో దేనిలో ఒక దానిలో శిక్షణ పొందాలని ఉద్బోధించారు.

కాలేజి కమిటి కార్యదర్శి శ్రీ సి. సి. సుబ్బారాయుడు విద్యార్థులలో సహకరించినందుకు గ్రామస్థులను అభినందించారు. బి. డి. ఓ. శ్రీ కె. శ్రీనివాసరావు ప్రభృతులు కూడా సభలో ప్రసంగించారు.

తిమ్మాపురం ఫిర్కా రైతుల సమావేశం

తిమ్మాపురం, సెప్టెంబరు 7— ఇటీవల తూర్పు గోదావరి జిల్లా కాకినాడ తాలూకా తిమ్మాపురం ఫిర్కా ద్వితీయ రైతు మహాజనసభ శ్రీ లోట గంగాధరరావు అధ్యక్షతన జరిగినది. కార్యదర్శి, కోశాధికారులనివేదికలను ఆమోదించారు.

శ్రీ అల్లూరి వెంకటరామరాజు అధ్యక్షులు. శ్రీ రావు వెంకట కృష్ణారావు ఉపాధ్యక్షులు. శ్రీ వాజురపు సూరరాజు కార్యదర్శి. శ్రీ మమ్మడి వెంకటరత్నం సహాయ కార్యదర్శి. శ్రీఐయ్యన వెంకటరావు కోశాధికారిగా, మరి 30 మందిని కార్యవర్గం సభ్యులుగా కొత్తగా ఎన్నుకొన్నారు.

గోదావరి బరాజును సత్వరమే నిర్మించవలెనని. దీనివల్ల ఏర్పడే అదనపు నీటి సౌకర్యాల దృష్ట్యా తిమ్మాపురం ఫిర్కాను గోదావరి అయకట్టులో చేర్చవలెనని వీరు కోరారు.

"కమలాపురంలో స్త్రీలకు మేకల పంపిణీ"

హుజూరాబాద్, సెప్టెంబరు 7— హుజురాబాద్ పంచాయతీ సమితిలోని కమలాపూర్ గ్రామంలో ఇటీవల మహిళా మండలి సమావేశం జరిగింది. సమావేశంలో సమితి అధ్యక్షుడు శ్రీ కేతిరి కాయిరెడ్డి మాట్లాడుతూ "అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భాన్ని పురస్కరించుకొని అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, కాపున మహిళలు ముందంజవేసి ఈ కార్యక్రమంలో పాల్గొని దేశానికి సేవచేయవలసినదిగా ఉద్బోధించారు. ఇట్టి సందర్భంలో కమలాపూర్ గ్రామంలోని ఐదుగురి స్త్రీలకు ఐదు వందల రూపాయిలు విలువగల మేకలను ఇవ్వడానికి నిర్ణయించారు. సమావేశంలో మండలాభివృద్ధి అధికారి శ్రీ డి. పాండురంగరాజు, శ్రీ సంక్షేమ విస్తరణాధికారి శ్రీమతి వి. ఎం. హేమలత పాల్గొన్నారు.

మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి విజయ కృతజ్ఞతలు తెలియజేశారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో భారీమొత్తాన చారాలు వాల్చుతున్న ముగ్గురు విజయవాడ యువకులను అరెస్టుచేసి, వారివద్ద 40 వేల రూపాయల విలువ గల వస్తువులను స్వాధీనం చేసుకున్న క్రయం బ్రాంచి ఇన్‌స్పెక్టర్ శ్రీ నిడదవోలు సత్యనారాయణ

ఎల్లారెడ్డి సమితిలో రైతులకు 6.20 లక్షల మేరకు ఋణాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాద్, సెప్టెంబరు 7— ఎల్లారెడ్డి సమితిలో రైతులకు ఐ. ఎం. ఎస్. ఋణాల కింద 6.20 లక్షల రూపాయల మేరకు సహాయం అందజేశారు.

ఇందులో 4.65 లక్షల రూపాయల విలువగల ఎడ్లపులు, 110 వేల రూపాయల విలువగల విత్తనాలు, 45 వేల రూపాయల విలువగల పనిముట్లు పున్నాయి.

250 మంది హరిజనులు, 250 మంది లంబాడీలలో సహా 1800 మంది సన్నకారు రైతులను ఈ ఋణాలు అందచేశారు. సమితిలో తొమ్మిది వేల ఎకరాలలో హెచ్చు దిగుబడి నిచ్చే వంగడాలు చేశారు.

ఎల్లారెడ్డి తాలూకాలో మహిళా మండలి భవనాలు

అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో భాగంగా ఎల్లారెడ్డి సమితి నాలవ స్థాయి సంఘం ఎల్లారెడ్డి తాలూకాలో మహిళా కళాశాల భవనాల నిర్మాణానికి 30 వేల రూపాయలు మంజూరు చేశారు.

భోగస్ రేషన్ కార్డులు పట్టివేత: ఒకని అరెస్ట్

అనేక కార్డు గాయిందా 15 బోగస్ కార్డులను తనవద్ద పుంచుకున్నందుకు పోలీసులు రె. అమరయ్య అనే వ్యక్తిని అరెస్టు చేశారు. సివిల్ సప్లయిస్ అధికారుల ఫిర్యాదుపై ఈ అరెస్టు జరిగింది. అతనిని నిజామాబాద్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 15 రోజులపాటు కస్టడీలో పుంచవలసిందిగా మెజిస్ట్రేట్ ఆదేశించారు.

జమ్మూ జిల్లాలో రేడియో లైసెన్సుల తనిఖీ

కొత్తగూడెం, సెప్టెంబరు 7— బూర్గంపాడు గ్రామానికి చెందిన దుద్దుకూరి వెంకటప్పయ్య, మహ్మద్ యాకూబ్‌లను కొత్తగూడెం ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ డాక్టర్ టి. రంగారావు 25 రూపాయల జరిమానా, చెల్లింపకపోతే 15 రోజుల జైలు శిక్ష విధించారు.

రేడియో లైసెన్సులు రెన్యూ చేయనందుకు ఈ శిక్ష విధించారు.

సర్వోదయపురం దోపిడీ కేసులో 19 మంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 7— గత మార్చి 13 వ తేదీ రాత్రి ఇక్కడికి సమీపాన వున్న సర్వోదయపురంలో జరిగిన దోపిడీ దొంగతనం నేరాల సందర్భంగా క్రైమ్ బ్రాంచి పోలీసు అధికారులు వివిధ ప్రాంతాలలో సుమారు 19 మందిని అరెస్టు చేశారు.

క్రైమ్ బ్రాంచి పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. నాగేశ్వరరావు అరెస్టు అయిన వారిలో 14 మందిని ఇక్కడి స్థానిక న్యాయ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా ఇక్కడి సబ్‌జైలు విశ్రాంతిలో వుంచాలని ఆయన ఆదేశించారు.

దోపిడీ నేరస్తులు ఒక కిరాయి పెంపోలో సర్వోదయపురంలో కాలువ రోడ్డు ప్రక్కన విడిగావున్న ఒక ఇంటికి వెళ్ళి ఇంటియజమాని శ్రీ ఎస్.వి.డి. ప్రసాదరావును, ఆయన కుటుంబ సభ్యులను వ్యవసాయ క్షేత్రం సిబ్బందిలో పాటు అక్కడవున్న ఆల్సేషియన్ కుక్కలను గాయపరచి 50 వేల రూపాయలకు పైగా విలువచేసే ఆస్తిని దోచుకున్నట్టు తెలుస్తున్నది. దోపిడీ నేరస్తులు రైలులో పారిపోయినట్టు చెప్పబడుతున్నది.

ఆ దొంగల జట్టువల్లనే కొవ్వూరు తాలూకా గజ్జారం, పర్కొండపాడు గ్రామాలలో చోరీ నేరాలు జరిగినట్టు తెలుస్తున్నది. పోలీసులు కొంత చోరీసొత్తును వశపరుచుకున్నట్టు శ్రీ ఎస్. వి. డి. ప్రసాదరావు ఆంధ్రజ్యోతి విలేకరికి చెప్పారు.

పెంటపాడులో రైతు కుమారుని ఆత్మహత్య

పెంటపాడులో మౌంజీపీడు గ్రామానికి చెందిన ఒక రైతు కుమారుడు హెచ్చు మోతాదులో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్నట్టు తెలియవచ్చింది.

శ్రీ దుర్మరణం

పెంటపాడులో ఒక శ్రీ గోడకు పిడకలు కొడుతుండగా ఆ గోడ మీదపడిన పలితంగా అపెమృతి చెందినట్టు తెలుస్తున్నది. ఇటీవల భారీవర్షాలవల్ల ఆ గోడ దాగా నాని పడిపోయినట్టు చెప్పబడుతున్నది.

రాడేపలిగూడెంలో ఉపాధ్యాయ దినోత్సవం

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 7— నల్లజర్ల సమితికి చెందిన 12 మంది రిటైర్డ్ ఉపాధ్యాయులను మొన్న ఇక్కడ ఒక బహిరంగ సభలో సన్మానించారు.

కాపనసభ్యుడు శ్రీ ఈలి ఆంజనేయులు సభను ప్రారంభించారు. సమితి అధ్యక్షుడు శ్రీ కె. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. బి.డి.ఓ. శ్రీసీతారామరాజు, శ్రీయుతులు ఎం. నాగేశ్వరరావు, హరనాథ్, విక్టర్, రామారావు ప్రసంగించారు.

విస్తృత ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పెంటపాడు స్కూలు రిటైర్డ్ హెడ్మాష్టరు శ్రీ రంగాచార్యులును లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీ. వేగేశన జగన్నాథరాజు సన్మానించారు.

హుజూరాబాద్ సమితిలో కుటుంబనియంత్రణ కార్యక్రమం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరాబాద్, సెప్టెంబరు 7— హుజూరాబాద్ పంచాయతీ సమితిలోని కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమావేశం యిటీవల సమితి అధ్యక్షుడు శ్రీ కేతిరి కాయిరెడ్డి అధ్యక్షతన జరిగినది. కమలాపూర్ కేంద్రం కరీంనగర్ జిల్లాలోనే కుటుంబ నియంత్రణకార్యక్రమంలో అగ్రగామిగా వున్నదని, సిబ్బంది క్రమశిక్షణలో, కష్టపడి పనిచేయాలని శ్రీకాయిరెడ్డిఉద్బోధించారు.

విరాళాంధ్రాలా కనీసం 12 నుంచి 15 పడకలు గల ఒక వార్డును ఏర్పాటు చేయనిది, పిల్లలకు ఉచితంగా లయన్సు క్లబ్ ద్వారా పోలియో డ్రాప్స్ అందజేయడానికి ప్రయత్నం చేయగలనని లయన తెలియచేశారు.

సమావేశంలో కేంద్రం వైద్యాధికారి శ్రీ డి. రాజేందర్‌రావు అహూతులను స్వాగతం చెపుతూ తమ కేంద్రంలో జరుగుతున్న కార్యక్రమాన్ని వివరించారు. పండలాభివృద్ధి అధికారి శ్రీ డి. పాండురంగరాజు సమావేశంలో పాల్గొని సిబ్బంది పాపించిన ప్రగతిని పరిశీలించారు. డాక్టర్ ఎ. సూర్యనారాయణ కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని వివరిస్తూ, రు నెలలో నాధ్యమైనంత ఎక్కువ ఆపరేషన్లు జరపడానికి సహాయపడాలని కోరారు. ఒక వెయ్యి రూపాయల ఖరీదు చేసే కొబ్బరి మొక్కలను గ్రాడుపిల్చడ్డి అధికారుల ద్వారా ప్రజలకు పంపిణీ చేయనున్నట్టు సమితి అధ్యక్షులు శ్రీ కాయిరెడ్డి తెలిపారు.

కొమరోలులో స్టేట్ బ్యాంకి శాఖ ఏర్పాటు

గిద్దలూరు, సెప్టెంబరు 7— ఇటీవల ఇక్కడకు 12 మైళ్ళ దూరాన కొమరోలు గ్రామంలో నెలకొల్పిన స్టేట్ బ్యాంకి శాఖను ప్రకాశం జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ ముత్తుముల భాస్కరరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఆర్. డి. ఓ. అజీజ్ సభకు అధ్యక్షత వహించారు.

కంభం బ్యాంకి మేనేజరు శ్రీ పి. ఎల్. నరసింహమూర్తి బ్యాంకుల పరపతిని వివరించారు. గిద్దలూరు బ్యాంకి మేనేజరు శ్రీ కోటేశ్వరరావు స్వాగతం చెప్పారు. శ్రీ బ్రహ్మయ్యగుప్త వందన సమర్పణం గావించారు.

విజయనగరానికి కల్యాణ మండపం, కమ్యూనిటీహాల్

ఐదు లక్షల వ్యయంతో నిర్మించనున్నట్టు మునిసిపల్ స్పెషలాఫీసర్ శ్రీ పెదకాపు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, సెప్టెంబర్ 7—విజయనగరంలో ప్రజల సహాయ సహకారాలతో 5 లక్షల రూపాయల అంచనా ఖర్చులో కల్యాణమండపంతో సహా ఒక కమ్యూనిటీ హాల్‌ను త్వరలో నిర్మించడం జరుగుతుందని పట్టణ మునిసిపల్ స్పెషలాఫీసర్ శ్రీ పి పెదకాపు మొన్న ఇక్కడ వెల్లడించారు.

రాష్ట్ర ప్రజానాట్యమండలి స్థానిక శాఖ ఆధ్వర్యాన జరిగిన డాక్టర్ జి. రాజారావు స్మారక సాంస్కృతికోత్సవాల సందర్భంగా మొన్న ఏర్పాటైన రెండవ రోజు సభా కార్యక్రమాలకు ఆయన అధ్యక్షత వహిస్తూ ఈ విషయాన్ని తెలియచేశారు.

సభలో శ్రీ పెదకాపు ఇంకా మాట్లాడుతూ, కళా, సంస్కృతిక రంగాలకు కాణాచిగా వాసికెక్కిన విజయనగరం పట్టణంలో ఇంతవరకు ఒక అడిటోరియం అంటూ లేకపోవడం దురదృష్టకరం అన్నారు.

విజయనగరంలో అడిటోరియం లేని లోటు తీర్చాలన్న భావం ప్రజలలో ప్రబలంగా నాటుకుపోయిందన్నారు. వారు దాని నిర్మాణానికి కావలసిన నిధిని సమకూర్చడానికి ప్రయత్నిస్తే మునిసిపాలిటీ కూడా అందుకు శక్తికొలది తోడ్పడగలదని ఆయన చెప్పారు.

కొంతమంది పత్రికా ప్రతినిధులు ఇక్కడి ప్రకాశం పార్కుకు ఎదురుగా వున్న రెండు వేల చదరపు అడుగుల భూమి స్థలాన్ని ఆడిటోరియంకోసం ప్రత్యేకించాలని సూచించడం జరిగింది. వారి సూచనను మన్నించి ఆ స్థలాన్ని దానికి మంజూరు చేయడం, సాంకేతిక ఆమోదం పొందిందం జరిగిందని శ్రీ పెదకాపు పేర్కొన్నారు. అక్కడ కల్యాణ మండపంలో సహా కమ్యూనిటీ హాలు నిర్మాణ వ్యవహారాలు చూడడానికి జిల్లా రెవిన్యూ ఆఫీసర్ అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటైనది. కమిటీ కార్యదర్శిగా మునిసిపల్ కమిషనర్ వ్యవహరిస్తారు. ఈ కమిటీ సభ్యులు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి సంబంధించిన మిగతా వివరాలను వరిశీలిస్తారు.

మునిసిపల్ స్పెషలాఫీసర్ శ్రీ పి. పెదకాపు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఇ. గోపాలరావు సమాజ సేవనట్టు చూపుతున్న శ్రద్ధాసక్తులను ప్రస్తావించి ఆయన అభినందిస్తూ, శ్రీ రావును ఆదర్శంగా తీసుకొని ఉదారంగా విరాళాలు ఇవ్వడానికి ముందుకురావాలని ప్రజలకు, ముఖ్యంగా వితరణశీలురకు విజ్ఞప్తి చేశారు.

8వ తేదీన జరిగే ఈ ఉత్సవాలు గుంటూరు సభకు అధ్యక్షతవహించే శ్రీ గోపాలరావు ఈ కమ్యూనిటీ హాలు నిర్మాణ నిధికి ఉదారంగా విరాళం ప్రకటించి విరాళాల చక్రవర్తుల నాయకత్వం వహించగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

మొన్నటి సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీ ఐవ్వాది రామారావు (నిడుపోలు) ప్రసంగిస్తూ, కమ్యూనిటీ హాలు నిర్మాణ నిధికి విరివిగా విరాళాలు ఇచ్చి రోడ్డివలందిందని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి, టి.టి.డి. నుంచి ఆర్థిక సహాయం పొందాలని లయన్స్ సూచించారు.

సినిమా నిషేధనకు నాటక, నాటిక పోటీలను ఏర్పాటుచేసే పద్ధతిని ఎట్టి పరిస్థితులలోను ప్రోత్సహించరాదని ఆయన చెప్పారు. దానివల్ల పెక్కు అనర్థాలు, ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందని అన్నారు.

పల్లెలు-బస్తీలు

దినమల్లం

పశ్చిమగోదావరి జిల్లా పోడూరు సమితికి చెందిన చినమల్లంలోని విజయ మహిళామండలి అధ్యర్యాన ఇటీవల వారశాల అవరణంలో మహిళామండలి ప్రెసిడెంటు శ్రీమతి చిలుమూరి చూన్నీలక్ష్మి బాయి అధ్యక్షతన పెద్దఎత్తున అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని జరిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ ప్రభాకరాజు వెంకయ్య, ప్రముఖ సాంఘిక సేవకురాలు శ్రీమతి పత్సవాడ సీతమ్మ మాట్లాడారు.

ఆచంట

ఇటీవల పశ్చిమ గోదావరిజిల్లా ఆచంట శ్రీ సత్యసాయి మహిళా మండలివారు ప్రెసిడెంటు శ్రీమతి చెక్కంటి మీర్యాలమ్మ అధ్యక్షతన సమావేశమై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రవేశపెట్టిన 20 సూత్రాల ఆర్థిక ప్రణాళికకు మద్దతును ప్రకటిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఉలవపాడు

ప్రకాశంజిల్లా ఉలవపాడు సమితికి చెందిన సందనవసం గ్రామీణ రేడియో గొష్ఠి సంఘానికి ఇటీవల జిల్లా పౌర సంబంధ శాఖాధికారి శ్రీ వి. రామలింగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. గొష్ఠి సమావేశకర్త శ్రీ కోనూరి వెంకటసుబ్బయ్య స్వాగతం పలికారు. సభకు ఉలవపాడు బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ కె సుబ్రహ్మణ్యం అధ్యక్షతవహించారు.

తెలుగు చలన చిత్రాలకు సమృద్ధిగా కలర్ ఫిలిమ్ సప్లై

కేంద్రానికి శ్రీ సీతారామస్వామి విజ్ఞప్తి

విశాఖపట్నం, సెప్టెంబరు 7— వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య మాజీ అధ్యక్షుడు శ్రీ సి. వి. సీతారామస్వామి కేంద్ర

ది అగ్రికల్చరల్ మార్కెటు కమిటీ, గుంటూరు

టెండరు నోటీసు

గుంటూరు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ క్రొత్త యార్డులో ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు వేరు వేరు సీలువేసిన టెండర్లు పి. డబ్ల్యు. డి., అర్. అండ్ బి. పి. హెచ్. డి. ఇన్. పి. కార్యాలయములలో రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్లు నుండి ది. 6–10–75 సాయంత్రము 3-30 గం. వరకు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గారిచే గాని వారిచే అనుమతి పొందినవారిచే గాని మార్కెటు కమిటీ కార్యాలయము వద్ద స్వీకరింపబడి అదేరోజు సాయంత్రము 4గం॥ కు వదచు టెండర్లు అప్పుడు హాజరైయుండు టెండరుదార్ల సమక్షమున తెరువ బడును.

క్రమ సంఖ్య	పని వివరము	అంచనా విలువ	పనిపూర్తి చేయు కాలము	ధరావతు సొమ్ము	టెండరు షెడ్యూలు ఖరీదు
		రు.		రు.	రు.
1.	2వ గిడ్డంగి నిర్మాణము పార్టు I	49,000/-	3½ నెలలు	1225/-	21/-
2.	—డిటో— పార్టు II	31,000/-	5 నెలలు	770/-	21/-
3.	3 వ గిడ్డంగి నిర్మాణము పార్టు I	49,000/-	3½ నెలలు	1225/-	21/-
4.	—డిటో— పార్టు II	31,000/-	5 నెలలు	770/-	21/-
5.	4 వ గిడ్డంగి నిర్మాణము పార్టు I	49,000/-	3½ నెలలు	1225/-	21/-
6.	—డిటో— పార్టు II	31,000/-	5 నెలలు	770/-	21/-
7.	2. 5. వేయింగు ప్లాటు ఫారములమధ్య పరోక వేయింగు ప్లాటు ఫారమును కట్టుట. పార్టు I	50,000/-	2½ నెలలు	1250/-	21/-
8.	—డిటో— పార్టు II	25,500/-	4 నెలలు	640/-	21/-
9.	5 వ నెంబరు వేయింగు ప్లాటుఫారమును కట్టుట.	49,000/-	4 నెలలు	1225/-	21/-

టెండరు షెడ్యూలు మరియు దరఖాస్తు పత్రములు గుంటూరులో పైనుదహరించిన కార్యాలయము నుండి ఖరీదు చెల్లించి పై కార్యాలయము ఎనిచేయు దినములలో ది 29–9–75 నుండి 4–10–75 వరకు ఉదయము 11 గంటల నుండి సాయంత్రము 4 గంటల వరకు పొందవచ్చును. టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

మిగతా వివరములు పై కార్యాలయము పనిచేయు కాలములో తెలుసుకొన వచ్చును.

(సం) సకుర్తు రామయ్య
చైర్మన్
అగ్రికల్చరల్ మార్కెటు కమిటి
గుంటూరు.

74—9—75

నోటిఫికేషన్ 2

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్

1975-76కు భారతప్రభుత్వ, రాష్ట్రప్రభుత్వాల స్కాలర్‌షిప్‌లు

జన్మద్వారాగాని, లేదా నివాసంద్వారాగాని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులనుంచి భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల స్కాలర్‌షిప్‌ల ప్రధానానికి దరఖాస్తులు కోరబడుతున్నవి. అయా అధికారులకు స్కాలర్‌షిప్ ఫారాలు అందచేయడానికి చది తేదీలోగద ప్రకటించిన విధంగా 30–9–1975. స్కాలర్‌షిప్‌లు పొందే అర్హతలను వివరించే షరతులు, నిబంధనలు యివి.

i) షెడ్యూల్డు కులాలకు చెందిన పోస్టు మెట్రిక్ విద్యార్థులకు భారత ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు.

1. కరస్పాండెన్స్ కోర్సులద్వారా చదువుకొనే అభ్యర్థులు అర్హులుకారు.
2. ఫుల్‌టైమ్ ఉద్యోగాలు చేస్తున్న అభ్యర్థులు ఈ స్కాలర్‌షిప్‌లకు అర్హులు కారు.
3. ఒకే దంపతులకు జన్మించిన లేదా ఒకే సంరక్షకుని వద్ద వున్న ఇద్దరు పిల్లలకు స్కాలర్‌షిప్‌లు పొందే అర్హత లేదు.
4. ఈ స్కీముక్రింద స్కాలర్‌షిప్ పొందినవాడు, ఏ ఇతర స్కాలర్‌షిప్‌లకు స్టయిపెండ్‌లకు అర్హులు కాడు. ఏ ఇతర స్కాలర్‌షిప్‌లు స్టయిపెండ్ యివ్వబడిన పక్షంలో విద్యార్థులు రెండు స్కాలర్‌షిప్/స్టయిపెండ్‌లలో ఏది తనకు లాభకరమో ఎన్నుకొని స్కాలర్‌షిప్ లిచ్చే అధికారంకల అధికారికి తన ఎన్నికను గురించి తెలియ జేయాలి.
5. అన్నివిధాల తలిదండ్రుల నెలసరి రాబడి రు. 750–మించిన విద్యార్థి స్కాలర్‌షిప్‌కు మంజూరుకు అర్హుడు కాడు.

ii) రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు

1. షెడ్యూల్డు కులాలకు, హరిజన క్రైస్తవులకు, రికగ్నయిజ్డు ప్రీమెట్రిక్ కోర్సులు చదువుకొంటున్న జాబితాలోని వెనుకబడిన తరగతులవారు–ఎవరి తలిదండ్రుల/సంరక్షకుల సాలుసరి రాబడి రు. 3,600– మించదో, వారు స్కాలర్‌షిప్‌లకు అర్హులు.
2. హరిజన క్రైస్తవులకు, జాబితాలోని వెనుకబడిన తరగతులకుచెందిన పోస్టు మెట్రిక్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు ఎవరి తల్లిదండ్రుల సాలు రాబడి రు. 3,600– మించదో వారు స్కాలర్‌షిప్‌లకు అర్హులు.
3. ఆర్థికంగా వెనుకబడివున్న తరగతులకు చెందిన ప్రీమెట్రిక్ కోర్సు చదువుకొంటున్న విద్యార్థులు ఎవరి తలిదండ్రుల/సంరక్షకుల సాలుసరి రాబడి రు. 1,500–మించదో వారు స్కాలరుషిప్‌లకు అర్హులు.
4. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెంది, పోస్టు మెట్రిక్ కోర్సులు చదువుకొంటున్న విద్యార్థులు ఎవరి తలిదండ్రుల/సంరక్షకుని ఆదాయం రు. 1,500–మించదో, గ్రాడ్యుయేషన్ కోర్సులలో ఎవరికీ 50% మార్కులు, పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులలో ఎవరికి 55% మార్కులు వచ్చినవో వారు స్కాలరుషిప్‌లకు అర్హులు.
5. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటునుంచిగాని లేదా ఇతర డిపార్టుమెంటుల నుంచి గాని మెరిట్ స్కాలర్‌షిప్ మినహా ఏ ఇతర స్కాలర్‌షిప్ అయినా పొందుతున్న ఏవిద్యార్థి ఈస్కాలర్‌షిప్‌కు అర్హులుకాడు.
6. విద్యార్థులందరు తలిదండ్రుల (తలిదండ్రులు జీవించివుండని ఎక్కంలో సంరక్షకుని) రాబడి సర్టిఫికెట్లను తహసీల్దార్ నుంచి లేదా ఒక సబ్ తాలూకాకు ఇండిపెండెంట్ చార్జికల డిప్యూటీ తహసీల్దారు నుంచి గాని తీసుకురావలెను. అలా తీసుకొని రానిచో దరఖాస్తులు తిరస్కరింపబడగలవు.
7. షెడ్యూల్డు కులాలు, జాబితాలోని వెనుకబడిన తరగతుల వారు హాజరైన క్రైస్తవులు 12–6–1974 తేదీగల జి. ఓ. ఎం. ఎస్. నెం. 403 ఇ పరియు ఎస్.డబ్ల్యు. డిపార్టుమెంటు వరంగా ఎం.ఎల్.ఏ.లు, ఎం.ఎల్.సి.లు, ఎం.పి.లచే జారీచేయబడిన కులం సర్టిఫికెట్ సమర్పించవలెను.

[సం] కె. మాధవరావు,
డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్.

1059/Advt/75/29-8-75

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao
Resident Editor : Nandury Ramamohana Rao.

డాక్టరు రాధాకృష్ణన్ విశిష్టత

ప్రఖ్యాత విద్యావేత్త వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 7— ఇక్కడి రాష్ట్రప్రభుత్వ సమాచార కేంద్రంలో మొన్న జరిగిన సమావేశంలో ప్రఖ్యాత విద్యావేత్త శ్రీ ఎమ్. కోటీశ్వరన్ ప్రసంగిస్తూ, వ్రాక్, పళ్ళపదేశాల ప్రాచీన తత్త్వవేత్తలు, సమకాలీన మహాత్ముల మేలికలయిక డాక్టరు రాధాకృష్ణన్ అని అభివర్ణించారు.

ఆయన ఆలోచనా సరళిపై ప్లేటో, హెగెల్, వైట్‌హెడ్, శంకరుల ప్రభావం వున్నది. మన దేశంలో చాలా మంది మేధావుల వలెనే లౌకిక వివేకాసంపదను ఆయనను ప్రభావితం చేశాయి. ఆయన తత్వశాస్త్రాన్ని ఆధ్యాత్మిక ఆదర్శవాదం, మానవతావాదంగా అభివర్ణించవచ్చునని శ్రీ కోటీశ్వరన్ అన్నారు.

శ్రీ కోటీశ్వరన్‌ను సభికులకు సమాచార, ప్రజాసంబంధాల శాఖ శ్రీపతి రాజ్యం సిన్హా పరిచయం చేశారు.

డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎస్. వి. గోపాలశాస్త్రి కూడా ప్రసంగించారు.

మంగళగిరిలో మోటారు పంపుసెట్లు దొంగల అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, సెప్టెంబరు 7— ఇక్కడికు బదుమైళ్ళ దూరంలో వున్న కిష్టాయిపాలెం గ్రామంలో గత డిసెంబరు నుంచి వ్యవసాయానికి పెట్టుకున్న మోటార్లు, పంపుసెట్లు పొలములనుంచి పెట్లు పగలగొట్టి నేరాలు చేయుచున్న పెనుమూక నివాసి నందిగం జాకోబ్, మంగళగిరి నివాసి షేక్ సైదాసాహెబులను అరెస్టు చేసి నాలుగు ఎలక్ట్రిక్ మోటార్లను ఇనుముదూడ 14 పేలు కరీదుగలవి స్వాధీనపరచుకున్నారు. ఈ సందర్భంలో మంగళగిరి సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. ఆర్. కె. రాజు, స్పెషల్‌డ్యూటీ సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ జి. అజయకుమార్ పనిచేసి మంగళగిరి జ్యుడిషియల్ సెకండు క్లాసు మేజిస్ట్రేటు వద్ద కేసు దాఖలు చేశారు.

లబ్బీపేట దేవాలయంలో శ్రీ లక్ష్మీగణపతి నవరాత్రులు

విజయవాడ, సెప్టెంబరు 7— లబ్బీపేట శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో గల శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి మఠంకు చెందిన శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో ఈ నెల అరవ తేదీన శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రులు ప్రారంభమైనాయి. ఇవి 14 వ తేదీవరకు జరుగుతాయి.

ఆకాశవాణి

మంగళవారం, సెప్టెంబరు 9

విజయవాడ

ఉ॥ 8-20 చల్లపల్లి కృష్ణమూర్తి శాస్త్రి: వయొలిన్, పు॥ 11-45 ఉన్నత పాఠశాలకు. 12-05 చల్లపల్లి కృష్ణమూర్తి శాస్త్రి: వయొలిన్. 1-30 వనితావాణి: "టూహెచ్‌వో పండ్లకొ నిలువలు" శ్రీరాంలక్ష్మి ప్రసన్న ప్రసంగం. 2-10 ఉన్నత పాఠశాలకు సా॥ 6-30 యువవాణి సంగీత కవంబ కార్యక్రమం సమర్పణ: అనుపమ మ్యూజికల్ అసోసియేషన్, విజయవాడ. 7-55 వార్తలు. 8-00 హైదరాబాదు నుంచి రిలే. 8-30 పొన్నాపొగడా. 8-35 వాద్యసంగీతం. 9-45 లలిత సంగీతం: వై. జయలక్ష్మి. 10-00 హరిప్రసాద్ చౌరాసియా: వేణువు.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-45 సంగీతసుధ రాధ, జయలక్ష్మి: గాత్రం. మ॥ 11-45 ఉన్నత పాఠశాలకు. 12-05 సంగీతసుధ మహారాజపురం సంతానం: గాత్రం. 1-30 వనితావాణి. 2-10 హైస్కూలు విద్యార్థులకు సా॥ 5-30 ఎ. ఎం. మాణిక్యశర్మ: వీణ. 8-00 "ఇందుకు సాక్షులు" నాటిక రచన: ఎమ్. ఎస్. ఆర్. మూర్తి 8-30 మీరు కోరినపాటలు. 10-00 వి. ఎమ్. మాణిక్యశర్మ: వీణ.

హైదరాబాద్—బి

రా॥ 8-25 శాస్త్రీయసంగీత. 9-00 అబ్దుల్ హలీమజఫర్‌ఖాన్: సితార్.

యువవాణి

ఉ॥ 7-05 కర్ణాటక సంగీతం. 7-50 రేడియో కళాశాల, 'శ్రీనాథుని చాటుపద్యాలు' కె. గిరిలక్ష్మి ప్రసంగం చిత్రసీమ. సా॥ 6-10 టి. విజయలక్ష్మి: సితార్. 7-05 రంగులతెర: కళాపండరి సమర్పించు కదంబ కార్యక్రమం చిత్రసీమ, క్రీడాలోకం.

విశాఖపట్టణం

మ॥ 12.40 కార్మికుల కార్యక్రమం 'జీవితమే ఒక ఎండుగ' సినిమా పాటలతో కూర్చిన రూపకం సమర్పణ: సహస్రబాహు. 8-45 అణువైద్యంలో పురోగతి డాక్టరు కె.వి. రమణారావు ప్రసంగం. (మిగతా కార్యక్రమాలు హైదరాబాద్‌వలె)

కడప

ఉ॥ 7-45 సంగీతామృతం: కారైకుడుచి పి. అరుణాచలం: నాదస్వరం. సా॥ 5-30 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి: గాత్రం.

వైద్య సౌకర్యాలులేని నల్గొండజిల్లా గ్రామాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 7—నల్గొండ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో సగటున వంద కిలో చదరపు మీటర్లకు నాలుగు పోస్టాఫీసులు పుండగా సగటున ఆదే వంద చదరపు కిలోమీటర్లలో ఒక్క ఆస్పత్రి అయినా లేదు.

మొన్న విడుదలయిన నల్గొండ జిల్లా 1971 జనాభా లెక్కలు తెలిపే పుస్తకంలో ఈ విషయం వున్నది.

ఈ చిన్న పుస్తకం రెండు భాగాలలో మొదటి భాగంలో గ్రామాలు, పట్టణాల సూచిక వున్నది. రెండవ భాగంలో గ్రామాలు, పట్టణాల ప్రాథమిక జనాభా వివరాలు వున్నాయి.

ఈ పుస్తకంలోని వివరాల ప్రకారం జిల్లాలోని 528 గ్రామాలలో పోస్టాఫీసులు వున్నాయి. కాగా, అన్నితరహాల ఆస్పత్రులు కలుపుకొని జిల్లాలో మొత్తం 52 ఆస్పత్రులు మాత్రమే వున్నాయి.

జిల్లాలోని మొత్తం 1165 గ్రామాలలో జనులు నివసిస్తున్న గ్రామాలు 1115. మిగతా 50 గ్రామాలలో కూడా ప్రజలు నివసిస్తున్నప్పటికీ అవి రెవెన్యూ లెక్కలలో లేవు.

ప్రజలు నివసిస్తున్న గ్రామాలలో 217 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా వున్నది.

జిల్లా జనాభా 18,19,738. ఇది రాష్ట్ర జనాభాలో 4.80 శాతం. 1961 నుంచి 1971 వరకు జనాభా పెరుగుదల క్రమం 16.8 శాతంగా వున్నది.

శ్రీ పురుషుల నిష్పత్తి రాష్ట్రంలో 977 : 1000 గా వుండగా యీ జిల్లాలో శ్రీ పురుషుల 965 : 1000 నిష్పత్తిలో వున్నారు.

జిల్లా జనాభాలో 15.9 శాతం షెడ్యూలు కులాలవారు వున్నారు. షెడ్యూలు జాతుల వారు మాత్రం కేవలం 519 మంది వున్నారు.

జిల్లాలో మొత్తం ఆరు పట్టణాలు వున్నాయి. అయితే అత్యధిక జనాభా వున్న గ్రామం హుజూర్‌నగర్. అక్కడ 11,423 మంది ప్రజలు నివసిస్తున్నారు. కాగా జిల్లాలో అతి తక్కువ 21 మంది మాత్రమే జనాభా గల గ్రామం నల్గొండ తాలూకాలోని మంగినవల్లి.

భోనగిరి తాలూకాలోని కొలనుపాక గ్రామంలోని ప్రసిద్ధ జైన దేవాలయంలో ద్వారసముద్రలో వున్న మహావీరుని మూర్తిని జనాభా లెక్కలు తెలిపే ఈ పుస్తకానికి ముఖ చిత్రంగా చేశారు.

1,750 మెట్రిక్ టన్నుల నత్రజని ఎరువులు

గుడివాడ సమితిలో పంపిణీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, సెప్టెంబరు 7—కృష్ణాజిల్లా గుడివాడ సమితికి చెందిన 1,22,480 ఎకరాలకు ఈ సార్వా కాలంలో 19 వేల ఎకరాలలో అదిక దిగుబడి వరి రకాలను, "సహూరి" 45 వేల ఎకరాలలో చేశారు.

సమితిద్వారా ఎరువుల కొనుగోలు నిమిత్తం రైతులకు రు. 2,88,710 లను పంపిణీ చేశారు. సహకార సంస్థలద్వారా రు 46 లక్షలు. షెడ్యూల్ బ్యాంకుల ద్వారా రెండు లక్షల ఎది వేల రూపాయలను ఋణాలుగా ఇచ్చారు.

గుడివాడ, పామర్రు వ్యవసాయ డిపోలద్వారా ప్రయివేటు, సహకార సంస్థలద్వారాఇప్పటివరకు 1750 మెట్రిక్ టన్నుల నత్రజని ఇచ్చే ఎరువులను సరఫరా చేశారు.

వ్యవసాయ డిపోల ద్వారానే సహూరి 15 లక్షల రూపాయల విలువగల ఎరువులను పంచారు.

1,600 కొబ్బరి మొక్కలను కూడా చేల గట్ల మీద నాటడానికి పంచారు.

సమితి అధ్యక్షులు శ్రీ అడ్డుసెల్లి వెంకట సుబ్రహ్మణ్యం, బి.డి.ఓ. శ్రీ కె. జి. అప్పారావు, వ్యవసాయ విస్తరణాధికారులు అధికోత్పత్తి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి కృషిచేస్తున్నారు.

సంతాపసభ

గుడివాడ, సెప్టెంబర్ 7 — స్థానిక కళల అభివృద్ధి సంఘం, విశ్వకళా భవన నిర్మాణ సంఘం, శిల్పకళా భవన నిర్మాణ సంఘంవారు సంయుక్తంగా ఇటీవల ఆర్యవైశ్య కళ్యాణమండపంలో కాసనసభ్యులు శ్రీ కటారి సత్యనారాయణరావు అధ్యక్షతన దాదుశిల్పి శ్రీ శిరందాసు గంగయ్య సంతాపసభ జరిపారు.

శ్రీ గంగయ్య జ్యేష్ఠ కుమారుడు, ప్రఖ్యాత ఆధునిక చిత్రకారులు, ప్రస్తుతం అమెరికాలో అర్జున్ ప్రొఫెసరు శ్రీ ఎస్.వి. రామారావు కృతజ్ఞతలను తెలియచేశారు.

ప్రధాని కార్యక్రమానికి హరిజనుల మద్దతు

హైదరాబాద్, సెప్టెంబరు 7—ప్రధాన మంత్రి ప్రకటించిన 20 అంశాల కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ నిజామాబాద్ జిల్లా షకీరనగర్ హరిజన సుధార్ సమితి తీర్మానించింది.

నూతన సంవత్సరానికి సమితి అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీ వి. పల్లయ్య, శ్రీ వి. బాలరాజ్ ఎన్నికయ్యారు.

సన్‌లార్ మల్లెబుల్స్ సంస్థ మూసివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 7—లోగడ యిచ్చిన అప్పులను వెంటనే చెల్లించాలని స్టేట్ బ్యాంకు కోరిన ఫలితంగా ఏలూరు చెరువులోని సన్‌లార్ మల్లెబుల్సు కంపెనీని మొన్నటి నుంచి మూసివేసినట్లు ఆ సంస్థ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

రాష్ట్ర లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ సహాయంతో ఉమ్మడి సంస్థగా దాన్ని 1969 లో ప్రారంభించారు. రాష్ట్ర లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఆ సంస్థకు మొత్తం 6.75 లక్షల రూపాయలు ఇచ్చింది. ఆర్థిక చిక్కులనుంచి ఆ సంస్థను బయటపడవేయడానికి కనిభారత పరిశ్రమల పునర్నిర్మాణ కార్పొరేషన్ మరి 11.65 లక్షం రూపాయలు దానికి ఇచ్చింది.

స్టేట్ బ్యాంకుకి ఇచ్చిన హామీని పునరుద్ధరించడానికి ఆ సంస్థ వాటాదారులలో ఒకరు అంగీకరించలేదని ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్, భారత పరిశ్రమల పునర్నిర్మాణ కార్పొరేషన్ కాయకర్తలు యత్నించినప్పటికీ, తన నిర్ణయాన్ని పునఃపరిశీలించడానికి స్టేట్ బ్యాంకు అంగీకరించక, ఆ కంపెనీపై దావా వేయడానికి సిద్ధపడిందని ఆ ప్రతినిధి చెప్పారు.

120 మంది పనిచేస్తున్న ఆ కంపెనీని పైన వివరించిన కారణాలవల్ల మూసివేయక తప్పలేదని ఆ ప్రతినిధి చెప్పారు.

విజయవాడలో ఉపాధ్యాయుల దినోత్సవం

విజయవాడ, సెప్టెంబరు 7— విజయవాడలోని బిషప్ అజయయ్య గరల్స్ హైస్కూలులో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంలో శ్రీ తుర్లపాటి కుటుంబరావు జాతీయ పతాకను ఎగురవేసి ఉపాధ్యాయదినోత్సవం ప్రాధాన్యాన్ని వివరించారు. ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఉమ స్వాగతం చెప్పారు. విద్యార్థినులు తమ ఉపాధ్యాయినులను ఘనంగా సత్కరించారు. శ్రీ దేవరకొండ చిన్ని కృష్ణశర్మ ప్రసంగించారు. అనంతరం విద్యార్థినుల నాట్యప్రదర్శనలు జరిగాయి.

సంద్యాల సహకార చక్కెర మిల్లుకు అనధికార పాలకవర్గం

హైదరాబాద్, సెప్టెంబరు 7—సంద్యాల సహకార చక్కెర ఫ్యాక్టరీ వ్యవహారాల నిర్వహణకు ఈ కింది అనధికారులను పాలకవర్గం డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది.

అధ్యక్షుడు: పార్లమెంటు సభ్యుడు శ్రీ వెంకేటంటి వెంకటసుబ్బయ్య; కాసనసమితి సభ్యులు శ్రీ వై. మహీంద్రరెడ్డి, (సంద్యాల), శ్రీ సిహెచ్. సత్యనారాయణ శర్మ (వి.కోడూరు సర్పంచ్) శ్రీ వి. నాగభూషణం చెట్టి (సంద్యాల పురపాలక సంఘం మాజీ చైర్మన్), కాసనసభ్యుడు శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి (అళ్ళగడ్డ), శ్రీ జి. రామ్‌టూపాల్ రెడ్డి (సంద్యాల పంచాయతీ సమితి అధ్యక్షుడు), శ్రీ పరదంగెట్టి జంబులన్న (పురపాలక సంఘం మాజీ చైర్మన్), స్వాతంత్ర్యయోధుడు శ్రీ కోడి నరసింహం, సంద్యాల తాలూకా బుజబుజనూరు నివాసి శ్రీ వై. ఎల్లారెడ్డి, సంద్యాల రైతు శ్రీ బాబుల్ రెడ్డి, శ్రీ కె. వి. రంగనాయకులు.

ప్రేదలు, కార్మికులకై వైద్య శిబిరం

హైదరాబాద్, సెప్టెంబరు 7— 40 వేల మంది బీద ప్రజానీకం, కార్మికుల వైద్య పరీక్ష నిమిత్తమై, సికందరాబాదు కి లోమీటర్ల దూరంలోవున్న ఉత్పల్ జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో ఈ నెల 14వ తేదీ ఉదయం వైద్య శిబిరాన్ని దాగ్యనగర్ జేసీస్‌వాడ నిర్వహింపనున్నట్లు నిన్న ప్రకటించారు.

'ఆహార, విహారాలలో క్రమశిక్షణ అవసరం'

రైనాలి సభలో డాక్టర్ ఆర్. సాంబశివరావు ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, సెప్టెంబర్ 7—ప్రకృతిలోని సమస్త జీవరాసులు తమ తమ ఆరోగ్య పరిరక్షణను పంచభూతాలమీదనే ఆధారపరచుకున్నవని, ప్రకృతిలో అంతర్భాగమైన మానవుడుకూడ తన ఆహార విహారాలలో క్రమవిధానాన్ని పాటించడం ద్వారా పంచభూతాలద్వారానే మందులలో పనిరేచుందా ఆరోగ్యపరిరక్షణచేసుకోవచ్చునని ప్రముఖ ప్రకృతి వైద్యులు డాక్టర్ ఆర్. సాంబశివరావు ఇటీవల తెనాలిలో జరిగిన శ్రీ శంకర యోగ వ్యాయామ ప్రకృతి చికిత్సాలయ దశమ వార్షికోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ ఉద్బోధించారు. సభకు 'ప్రకృతి శర్మ' డాక్టరు కె. ఆదినారాయణశర్మ అధ్యక్షత వహించగా శ్రీ విజ్ఞానానంద బ్రహ్మచారి, డాక్టర్ ధనదుధరం లక్ష్మీనరసింహం చార్యులు, శ్రీ ఎం. దనవ పున్నారావు మొదలగు వారు కూడా ప్రసంగించారు. సభానంతరం ప్రకృతి చికిత్స ద్వారా ఆరోగ్యాన్ని పొందినవారు యోగాసన, సూర్యనమస్కారచక్రాలను ప్రదర్శించారు. సభకు చుందు అల్పాహార విందు జరిగింది.

ఉయ్యూరు, కంకిపాడు సమితుల కాంగ్రెసు కార్యకర్తలసభలు

విజయవాడ, సెప్టెంబరు 7— ఇటీవల కృష్ణాజిల్లా ఉయ్యూరు వెంకటేశ్వర థియేటరులో సమితి కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరిగింది. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రేపాల బచ్చిరామారావు, శ్రీ రెడ్డి అధ్యక్షత వహించారు.

ఎం.ఎల్.ఎ లక్కినేని భాస్కరరావు ఎం.ఎల్.సి. శ్రీ కలపాల సూర్యప్రకాశరావు, సమితి అధ్యక్షులు శ్రీ కారాని రామమోహనరావు అత్యవసర పరిస్థితికి గల కారణాలను వివరించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు తమ గ్రామాలలోని ప్రస్తుత పరిస్థితులను వివరించారు.

స్వాతంత్ర్య యోధులు శ్రీ అన్నే అంజయ్య, శ్రీ గోరా మృతికి తమ సంతాపాన్ని తెలుపుతూ వీరు తీర్మానించారు.

ప్రధాని ప్రకటించిన అత్యవసర పరిస్థితికి, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమానికి తమ పూర్తి మద్దతును తెలియజేస్తూకూడా వీరు తీర్మానించారు.

కంకిపాడు సమితి

కంకిపాడు రహదారిబంగళాలో సమితి కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరిగినది. సభకు సమితికాంగ్రెసు ప్రెసిడెంట్ శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు అధ్యక్షత వహించారు. గ్రామంలోనిప్రస్తుత సమస్యలను కార్యకర్తలు వివరించారు.

ఎం.ఎల్.ఏ. శ్రీ కలపాల ప్రకాశరావు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రెడ్డి ఎం.ఎల్.ఎ. శ్రీ అక్కినేని భాస్కరరావు, దేశ పరిస్థితిని, ఆర్థిక కార్యక్రమాలను వివరించారు. లౌకిక సమితి అధ్యక్షులు శ్రీ పిడికిటి మాధవరావు స్వాగతం పలికారు.

ప్రముఖ స్వాతంత్ర్య యోధులు శ్రీ గోరా శ్రీ అన్నేఅంజయ్యల మృతికి సంతాప తీర్మానం చేశారు.

ప్రధాని ప్రకటించిన అత్యవసర పరిస్థితికి, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమానికి తమ హృదయపూర్వక మైన మద్దతులను తెలియజేస్తూ వీరు తీర్మానాలు చేశారు.

దక్షిణాదిలోతెల్లా పెద్దదిగా పేరు పొందిన లింగన్‌పల్లి రిజర్వాయర్ సెప్టెంబర్ ఆరవ తేదీనుంచి పొంగి ప్రవహిస్తున్నట్టు షిమోగా వార్త.



ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ, ఒంగోలు.

టెండరు నోటీసు

ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ, ఒంగోలు వారికి ఈ దిగువ పేర్కొనబడిన వస్తువులు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

స్టేషనరీ	విలువ	రు. 3,500/-	ధరావత్తు	రు. 175/-
టెక్నికల్ స్టేషనరీ	"	3,000/-	"	150/-
ప్రింటింగ్	"	3,000/-	"	150/-
బైండింగ్	"	3,000/-	"	150/-
ఫర్నీచరు	"	5,000/-	"	250/-

ధరావతు చలానా చెల్లించి, దరఖాస్తులో జతపరచి ది. 19-9-75 సాయంత్రం 3 గం॥లోపుగా ఈ కార్యాలయమునకు చేరునట్లుగా పంపవలెను. టెండర్లు అదేరోజు సాయంత్రం 4 గం॥లకు హాజరుగానున్న టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

దరఖాస్తు ఫారము, నిబంధనలు రు. 5/- చెల్లించి కార్యాలయము పనిచేయు కాలములో పొందవచ్చును.

యం. శ్రీహరిరావు
కార్యదర్శి



మచిలీపట్నం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

జి. 4. 7895/75 నెం. 11/75–76

ఈ దిగువ పదహరించిన పనులు చేయుటకుగాను సమోదుకాబడిన కంట్రాక్టరుమంచి సీలువేసిన టెండర్లు కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసరుగారి లేక వారి అనుమతి పొందిన వారిచేగాని ది 22–9–75 వ తేదీ గం. 3–00 ల వరకు మునిసిపల్ ఆఫీసులో స్వీకరింపబడును. రాబడిన టెండర్లు అదేరోజు గం. 3–30 లకు హాజరుగానున్న టెండరుదార్ల సమక్షమున లేక వారి ఏజంట్ల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారము 1 కి రు. 10-00 చొప్పున మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి ది. 18–9–75 లోగా షెడ్యూలు మునిసిపల్ ఇంజనీరుగారి కార్యాలయమునుండి పొందవచ్చును.

టెండరు ధరావతు ముందుగా మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి రసీదు టెండరులో జతపరచవలెను.

రాబడిని టెండర్లు ఏ కారణము ఉపదర్శించకయే నిరాకరించుటకు కౌన్సిల్ వారికి అధికారము కలదు.

వ. నెం.	పని వివరము	మదింపు విలువ	టెండరు ధరావతు	పనిపూర్తి చేయవలసిన కాలము
1.	2 వ వార్డు దేశాయిపేట హరిజనవాడకు సోలింగులో అప్రోచ్ రోడ్డు వేయుట	12,211/-	640/-	3 నెలలు
2.	30వ వార్డులో పి వి. దాసు వీధికి సోలింగులో రోడ్డువేయుట	13,401/-	700/-